జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 4 ఆగస్టు 2026 పేజీలు : 8

## బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జి రమణ అక్కయ్య ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ కార్యక్రమం ప్రారంభం






కేంద్ర ప్రభుత్వ “నషాముక్త్ భారత్” కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ మంచిర్యా ల ఇన్‌చార్జి రమణ అక్కయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లడారు. ఈ సందర్భంగా రమణ అక్కయ్య మాట్లాడుతూ, నేటి సమాజంలో ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి




మంచిర్యాల “ప్రజావాణి” కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతి రామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి సోమవారం దరఖాస్తులను స్వీకరించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ లోని 5వ వార్డు సభ్యుడు ఏనుగు జనార్దన్ రెడ్డి తన దరఖాస్తులో గ్రామ సర్పంచ్ ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు,

## భద్రతా పక్షోత్సవాల్లో శ్రీరాంపూర్ ఏరియాకు అగ్రస్థానం



56వ వార్షిక భద్రతా పక్షోత్సవాల బహుమతుల ప్రదానోత్సవంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలోనే అత్యధికంగా 17 బహుమతులు సాధించి ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని, ఈ బహుమతులు ఏరియాలో భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ--3 , 3ఏ గనిలో నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఇటీవల రామగుండం ఏరియా--1 లో జరిగిన 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాల బహుమతుల ప్రదానోత్సవంలో ఎస్ఆర్‌పీ--3 , 3ఏ గని గ్రూప్--3 విభాగంలో ఓవరాల్ ప్రథమ బహుమతితో పాటు ఫస్ట్ ఎయిడ్ విభాగంలోనూ ప్రథమ బహుమతి సాధించింది.

# 450 బెడ్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

## ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్




**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** 450 బెడ్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ డిమాండ్ చేశారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై నిర్మాణంలో ఉన్న 450 బెడ్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాటి ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రత్యేక చొరవతో మంచిర్యాల జిల్లా కేంద్రానికి సుమారు రూ.500 కోట్ల వ్యయంతో మెడికల్ కాలేజీతో పాటు 450 బెడ్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మంజూరైందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణ పనులు వేగంగా సాగాయని, గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మంచిర్యాల ఎమ్మెల్యేగా ప్రేమ్ సాగర్ రావు ఎన్నికైన తర్వాత హాస్పిటల్ నిర్మాణం పూర్తిగా మందగించిందని ఆరోపించారు. హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే దివాకర్ రావుకు ప్రజల్లో మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే పనులను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని, కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకొచ్చి నిర్మాణాన్ని పూర్తి చేయకుండా చేస్తున్నారని విజిత్ కుమార్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణ పనులు వేగంగా సాగేందుకు అక్కడే కార్మికులు నివసించేలా షెడ్లు ఏర్పాటు చేశారని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ షెడ్లలో ఉన్న కార్మికులను ఖాళీ చేయించడం వల్ల నిర్మాణ పనులు మరింత ఆలస్యమయ్యాయని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తయిన మెడికల్ కాలేజీని ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రారంభించారని తెలిపారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు దివాకర్ రావు లేదా తనపై రాజకీయ విభేదాలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని, కానీ ప్రజలకు అవసరమైన హాస్పిటల్ నిర్మాణాన్ని నిలిపివేసి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. మంచిర్యాల ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని 450 బెడ్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి





## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

**మంచిర్యాల, 3, ఆగస్టు (ప్రజాజ్యోతి):** చెన్నూరు పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చెన్నూరు పట్టణంలోని పాత బస్టాండ్ నుండి రావిచెట్టు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ, నూతన రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ తదితర అభివృద్ధి పనులను బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రోడ్డు విస్తరణ పేరుతో అనేక మంది చిన్న వ్యాపారుల దుకాణాలను తొలగించినప్పటికీ, ఇప్పటివరకు వారికి ఎలాంటి నష్టపరిహారం అందించలేదని పేర్కొన్నారు. దీంతో అనేక కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా ఆశించిన వేగంతో సాగకపోవడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ చెన్నూరు అభివృద్ధిపై తగిన దృష్టి సారించడం లేదని విమర్శించారు. రోడ్డు విస్తరణ కారణంగా నష్టపోయిన బాధితులకు వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రోడ్లు, డ్రైనేజీ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెన్నూరు పట్టణ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు పలువురు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఫలించిన ఐఎన్‌టీయూసీ పోరాటం

**-- మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే**

**సింగరేణి కార్మికుల ఐక్యతకు, ఐఎన్‌టీయూసీ పోరాట స్ఫూర్తికి దక్కిన ఘన విజయం**




**మంచిర్యాల, 3, ఆగస్టు (ప్రజాజ్యోతి)** : మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేంద్ర ప్రభుత్వం కేటాయించడం సింగరేణి కార్మిక లోకానికి ఆనందదాయకమైన పరిణామమని ఐఎన్‌టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు అన్నారు. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆగస్టు 1న సింగరేణి వ్యాప్తంగా ఉన్న 12 ఏరియాల జనరల్ మేనేజర్ కార్యాలయాల ఎదుట ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాలు, ఆందోళనలు విజయవంతంగా ఫలించాయని ఆయన తెలిపారు. ఆ ఉద్యమాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి సంస్థకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుందని అ న్నారు. ఈ విజయం సింగరేణి కార్మికుల ఐక్యత, నిబద్ధత, నిరంతర పోరాట స్ఫూర్తికి దక్కిన విజయఫలమని జెట్టి శంకర్ రావు అన్నారు. సంస్థ భవిష్యత్తు, కార్మికుల ఉద్యోగ భద్రత, తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సాగించిన ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం హర్షణీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న ప్రతి కార్మికుడికి, ఐఎన్‌టీయూసీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా తెలంగాణలోని అన్ని బొగ్గు బ్లాక్‌లు సింగరేణి సంస్థకే దక్కేలా న్యాయబద్ధమైన, ప్రజాస్వామ్య పోరాటాలను మరింత ఉధృతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. డాక్టర్ బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు సింగరేణి సంస్థ ప్రయోజనాల సాధన కోసం ఐఎన్‌టీయూసీ తన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తుందని జెట్టి శంకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు సిహెచ్ భీమ్ రావు, గరిగస్వామి, పి. తిరుపతి రాజు, జీవన్ జోయల్, పేరం రమేష్, ఎ. రవీందర్ రెడ్డి, లేగల శ్రీనివాస్, చాట్ల అశోక్, ఆర్. గోపాల్ రెడ్డి, పి. మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, జీవన్ రావుతో పాటు బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ నాయకులు, పెద్ద సంఖ్యలో సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో ఘనంగా వనమహోత్సవం



**మంచిర్యాల, 3, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ గారు, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య గారు, మున్సిపల్ కమిషనర్ జి. అన్వేష్ గారు, అసిస్టెంట్ కమిషనర్ జి. రాజు గారు, కార్పొరేటర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ జి. ప్రశాంత్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అధికారులు పిలుపునిచ్చారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలి




డాక్టర్ రామాక పాండురంగ శర్మ



**మంచిర్యాల, 3, ఆగస్టు (ప్రజా జ్యోతి):** మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని మంచిర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ అన్నారు . కేంద్ర ప్రభుత్వ "నశాముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమంను సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు యువత పూర్తిగా దూరంగా ఉండాలని, మత్తు రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు మత్తు పదార్థాలు లేని భారతదేశ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్ఎస్ఎస్ (టీమా) వాలంటీర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్లకార్డులు, పోస్టర్లు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాలను ప్రజలకు వివరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, సురక్షితమైన, మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కార్యక్రమంలో సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. జ్యోతి, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 , 2 కోఆర్డినేటర్లు ఎం.డి. రిజ్వానా బేగం, ఎస్. సత్యరాణి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు సామాజిక భద్రత పింఛన్లు చారిత్రాత్మక నిర్ణయం

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు




**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):**తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు సామాజిక భద్రత పింఛన్లు చారిత్రాత్మక నిర్ణయం అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కొనియాడారు .తెలంగాణ ప్రభుత్వం తలసేమియా మరియు సికిల్ సెల్ ఎనీమియా బాధితులకు ఆగస్టు 15వ తేదీ నుంచి నెలవారీ సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐబీ చౌరస్తా వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తలసేమియా మరియు సికిల్ సెల్ ఎనీమియా వంటి అరుదైన వ్యాధులతో బాధపడుతున్న కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నాయని, అలాంటి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ నెలవారీ పింఛన్ అందించడం మానవతా దృక్పథంతో తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు పెద్దపీట వేస్తూ సమాజంలోని ప్రతి బలహీన వర్గానికి భరోసా కల్పిస్తోందని అన్నారు. పేదలు, నిరుపేదలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఎంపీడీవోకు ఉపసర్పంచుల వినతి.

గ్రామపంచాయతీ నిధుల చెల్లింపులో జాయింట్ చెక్ పవర్ అమలు చేయాలని డిమాండ్.



**మందమర్రి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీల అభివృద్ధి పనుల నిధుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాయింట్ చెక్ పవర్ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ మందమర్రి మండల ఉపసర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు, చిర్రకుంట ఉపసర్పంచ్ గిర్నాటి జనార్ధన్ మాట్లాడుతూ, గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల బిల్లుల చెల్లింపులో సర్పంచ్--ఉపసర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పనుల బిల్లులను మాత్రం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల సంతకాలతోనే డ్రా చేస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాలు, మండలాల్లో జాయింట్ చెక్ పవర్ విధానం అమలవుతోందని, అదే విధానాన్ని మందమర్రి మండలంలోనూ అమలు చేసి గ్రామపంచాయతీ నిధులను సర్పంచ్--ఉపసర్పంచ్‌ల సంయుక్త సంతకాల ద్వారానే విడుదల చేయాలని ఎంపీడీవోను కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు, చట్ట నిబంధనలకు అనుగుణంగా జాయింట్ చెక్ పవర్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేసి ఉపసర్పంచ్‌ల హక్కులను పరిరక్షించాలని ఫోరం ప్రతినిధులు డిమాండ్ చేశారు.



## మణుగూరు పీకే--2 డిప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం చారిత్రాత్మక విజయం

ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ్ నాయక్




**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** మణుగూరు పీకే--2 డిప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు వేలం ద్వారా సింగరేణి సంస్థకు దక్కడం చారిత్రాత్మక విజయమని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్, ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యుడు పి. మాధవ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం హర్షం వ్యక్తం చేశారు . ఈ విజయానికి నిరంతరం కృషి చేసిన బీఎంఎస్ జాతీయ నాయకుడు కే. లక్ష్మారెడ్డి, అలాగే సింగరేణి ప్రయోజనాలను పరిరక్షించే దిశగా అప్రమత్తంగా వ్యవహరించి, ఈ ప్రాజెక్టు సింగరేణికే దక్కేలా ప్రత్యేక శ్రద్ధ చూపిన కేంద్ర బొగ్గు ,గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి యూనియన్ తరఫున హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు సింగరేణి అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు ప్రకటిస్తూనే, మరోవైపు ఈ ప్రాజెక్టు వేలంలో జెన్‌కోను సింగరేణికి పోటీగా నిలపడం కార్మికుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. ఈ విషయాన్ని బీఎంఎస్ ఎప్పటికప్పుడు కార్మికుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి పలుమార్లు వివరించి, ఈ ప్రాజెక్టు సింగరేణికే కేటాయించడం మణుగూరు ప్రాంత భవిష్యత్తుకు అత్యంత కీలకమని స్పష్టం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, గత నెల జూలై 19, 20 తేదీలలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి ప్రాంతాల్లో పర్యటించిన సందర్భంగా కూడా పీకే--2 డిప్ సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టును సింగరేణికే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని బీఎంఎస్ తరఫున ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు .నేడు ఈ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం మణుగూరు ప్రాంత భవిష్యత్తుకు, వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రతకు, సింగరేణి సంస్థ అభివృద్ధికి ఎంతో కీలకమైన పరిణామమని మాధవ్ నాయక్ పేర్కొన్నారు. సింగరేణి ప్రయోజనాల పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా నిరంతరం పోరాడిన బీఎంఎస్ కృషికి ఈ విజయం నిదర్శనమని అన్నారు. మణుగూరు ప్రాంతంలో బొగ్గు ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు, సింగరేణి భవిష్యత్తు అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాజెక్టు సింగరేణికి దక్కడం కార్మికులు, స్థానిక ప్రజలకు శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ కోసం బీఎంఎస్ ఇదే పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతుందని పి. మాధవ్ నాయక్ స్పష్టం చేశారు.

# బ్రహ్మకుమారీస్ ఇన్‌చార్జి రమణ అక్కయ్య ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ కార్యక్రమం ప్రారంభం

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపు

**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):**కేంద్ర ప్రభుత్వ "నషాముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ మంచిర్యాల ఇన్‌చార్జి రమణ అక్కయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రమణ అక్కయ్య మాట్లాడుతూ, నేటి సమాజంలో ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతిరోజూ పాఠశాలలు, కళాశాలలు, కమ్యూనిటీ హాళ్లలో నషాముక్త్ భారత్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులు, యువతతో మత్తు పదార్థాలకు దూరంగా ఉండే ప్రతిజ్ఞ చేయిస్తామని తెలిపారు. ఆరోగ్యం, ప్రశాంతత, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు బ్రమ్మ క్కయ్య, సింధు, వాణి అక్కయ్య, సుధాకర్ ప్రసాద్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగానికి బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని రమణ అక్కయ్య పిలుపునిచ్చారు.







# ఇంకుడు గుంత నిర్మాణానికి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శంకుస్థాపన

**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గం లోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణానికి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమాని కి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు విద్యార్థినులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కిషన్, సురేఖ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోట రవి, స్థానిక సర్పంచ్ బొడ్డు భూమయ్య, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, ఆత్మ కమిటీ చైర్మన్ సింగతి మురళి, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్ యాప్ ను వెంటనే తొలగించాలి

## --బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**జన్నారం,ఆగస్ట్3(ప్రజాజ్యోతి)** యూరియా బుకింగ్ యాప్ పద్ధతిని వెంటనే తొలగించి రైతులకు కావలసినంత యూరియా పంపిణీ చేయాలని కోరుతూ మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం జన్నారం వ్యవసాయ అధికారి సోదారి వీరన్నకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా యాప్ బుకింగ్ విధానం వల్ల రైతులకు తగినంత యూరియా దొరకడం లేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కావున మండలంలోని రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ చేయాలని,అలాగే ట్రాక్టర్ ఉన్న రైతులకు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ, రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, నాయకులు సత్యం, జాడి గంగాధర్, సుతారి వినయ్, ఫజల్ ఖాన్, కొండపల్లి మహేష్,ప్రభుదాస్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



# రెవెన్యూ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగస్టు 3 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అంశాల పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత భూ భారతి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, రెవెన్యూ సదస్సులు, సదాబైనామా తదితర భూ సమస్యలకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలని, పరిష్కారం కాని వాటిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని, ప్రజల వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబో మని హెచ్చరించారు. భూముల సర్వే, రీ-సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని సూచించా రు. ప్రభుత్వ నిబంధనల మేరకు 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారానే ఇసుక విక్రయాలు జరిగేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ నరసింహా మూర్తి, తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి.



**లక్షెట్టిపేట, ఆగస్టు 3(ప్రజాజ్యోతి) :** పట్టణంలోని తిలక్ నగర్ కు చెందిన రాపల్లి రమేష్(45) అనే వ్యక్తి చేపలు పట్టేందుకు వెళ్లి, చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై గోపతి సురేష్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, మృతునికి గతంలో చేపలు పట్టే అలవాటు ఉందన్నారు. నిన్న సాయంత్రం మహాలక్ష్మి వాడలోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి రాలేదన్నారు. ఉదయం చెరువులో మృతదేహం కనిపించగా సమాచారం అందుకున్న కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా, చెరువు నీటిలో చనిపోయి ఉన్నాడని తెలిపారు. మృతుడు చేపలను పట్టడం కోసం చెరువు నీటిలో వలవేయగా, వల ఆయన కాలికి, చేతికి చిక్కుకొని అదే చెరువులో పడి మృతి చెందాడన్నారు. మృతుని తల్లి బుచ్చి రాజవ్వ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ అన్వర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపాలిటీకి సింగరేణి దుకాణ సముదాయాలు అప్పగించాలి

**" ప్రజావాణి" లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ప్రజా సంఘాల నాయకులు**

**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):**బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి దుకాణ సముదాయాలను తక్షణమే బెల్లంపల్లి మున్సిపాలిటీకి బేషరతుగా అప్పగించాలని కోరుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ గతంలో ప్రభుత్వ నుంచి లీజుకు తీసుకున్న భూములను 2016--17లో ప్రభుత్వానికి (సీసీఎల్‌ఏ) అప్పగించిందని, వాటిలో సింగరేణి గృహాలు, ఖాళీ స్థలాలు కూడా ఉన్నాయని తెలిపారు. సింగరేణి గృహాల్లో నివసిస్తున్న వారికి జీవో నెం.76 ప్రకారం రిజిస్ట్రేషన్లు చేసినప్పటికీ, ఆ ప్రక్రియను మధ్యలోనే నిలిపివేయడంతో ఇంకా అనేక గృహాల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సుమారు వందేళ్ల క్రితం నిర్మించిన 160కు పైగా సింగరేణి దుకాణ సముదాయాలు ప్రస్తుతం నామమాత్రపు అద్దెలతో కొనసాగుతున్నాయని, పట్టణ అభివృద్ధితో వాటి విలువ లక్షల నుంచి కోట్ల రూపాయల స్థాయికి చేరిందని తెలిపారు. ఈ దుకాణ సముదాయాలను మున్సిపాలిటీకి అప్పగిస్తే స్థానిక సంస్థకు గణనీయమైన ఆదాయం సమకూరి, అభివృద్ధి పనులకు నిధులు లభిస్తాయని వివరించారు. అదేవిధంగా రెవెన్యూ శాఖకు అప్పగించిన ఖాళీ స్థలాలు పెద్దఎత్తున ఆక్రమణలకు గురవుతున్నాయని, పలుమార్లు కలెక్టర్, ఆర్డీఓ,



తహసీల్దార్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ రాజకీయ జోక్యంతో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇకనైనా సింగరేణి దుకాణ సముదాయాలను యుద్ధ ప్రాతిపదికన బెల్లంపల్లి మున్సిపాలిటీకి బేషరతుగా అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాలు బెల్లంపల్లి పట్టణ ప్రజల సహకారంతో ఉద్యమాన్ని చేపడతామని, అందుకు ప్రభుత్వం, సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు టి. మణిరామ్ సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ ఉపాధ్యక్షుడు బుల్లు మల్లయ్య, గజ్జె దుర్గయ్య, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు రామగొని గంగాధర్ గౌడ్, జలగంబాల వార్డు అధ్యక్షుడు నిత్య, కోళ్ల పుల్లయ్య, టీడీపీ పట్టణ యువజన నాయకుడు ఎస్.కె. అస్గర్, రామటంకి హరిబాబు, బెల్లంపల్లి మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య**




**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా సేవలు అందించేందుకు ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు నిర్వహించే ప్రతి శిక్షణను సద్వినియోగం చేసుకుని, శిక్షణలో పొందిన విజ్ఞానాన్ని విద్యార్థుల అభ్యున్నతికి వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తన వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవడానికి, నూతన బోధనా విధానాలను అవగాహన చేసుకోవడానికి, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకోవడానికి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు విద్యను అందించడం ఒక గొప్ప బాధ్యత మాత్రమే కాకుండా అదృష్టంగా భావించాలని, వారి జీవితాలలో సానుకూల మార్పు తీసుకురావడంలో ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడు తమ ఐఆర్‌సీ కేంద్రాలలో సమర్థవంతంగా అమలు చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సహాయక సేవలను అందించాలని సూచించారు. ప్రత్యేక అవసరాలున్న ప్రతి విద్యార్థి విద్యా హక్కులను పరిరక్షిస్తూ, వారికి సమగ్ర విద్యను అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించనున్న సదరం శిబిరాల కోసం అవసరమైన లబ్ధిదారుల జాబితాను ముందుగానే సిద్ధం చేసి, అర్హులైన విద్యార్థులకు వైకల్య ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హత గల ప్రతి విద్యార్థికి అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ కె.కృష్ణమూర్తి, కోర్స్ ఇన్‌చార్జ్ కె.చౌదరి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బి. రమేష్, డీఆర్‌పీలు, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పీలు పాల్గొన్నారు.

## టైగర్ జోన్ రద్దుకు అసెంబ్లీలో తీర్మానం చేయండి

**కేంద్ర ప్రభుత్వాన్ని మేం ఒప్పిస్తాం**
**కవ్వాల్ టైగర్ జోన్ రద్దుకు పార్టీలకతీతంగా ఉద్యమిద్దాం**
**ఆదివాసీ, గిరిజనుల ఆస్థిత్వాన్ని కాపాడుదాం**
**బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగష్టు 3 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసీ, గిరిజనులపై అటవీ శాఖ అధికారుల వికృత చేష్టలు నాటి నైజాం ప్రభుత్వాన్ని తలపిస్తున్నాయని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉడుంపూర్, మరియు ఇందన్ పెల్లి లో చేపల వేటకు వెళ్లిన ఆదివాసిలను అటవీ శాఖ అధికారులు విచక్షణ రహితంగా చితకభాదిన సంగతి తెలిసిందే. సోమవారం బీజేపీ నాయకులతో కలిసి భాదిత కుటుంబాలను పరమార్శించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, స్థానిక ఎమ్మెల్యే బొజ్జు ముఖ్య మంత్రి, మంత్రులతో



మాట్లాడి, రాబోయే అసెంబ్లీలో కవ్వాల్ టైగర్ జోన్ రద్దుకు తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని బీజేపీ ఎంపీ లతో కలిసి సహకరిస్తామని రితేష్ రాథోడ్ పేర్కొన్నారు. కవ్వాల్ టైగర్ జోన్ రద్దుకు పార్టీలకతీతంగా కలిసిరావాలని అయన పిలుపునిచ్చారు. అటవీ శాఖ అధికారులకు ఎవరు కూడా సహకరించకూడదని, అందరమూ కలిసి అటవీ శాఖపై సహాయ నీరకరణ ఉద్యమంతో, మన ఆస్థిత్వాన్ని కాపాడుకొందామని అయన పిలుపు నిచ్చారు.

## మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన టీఎన్జీవో జిల్లా కమిటీ సభ్యులు

**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి ఎస్ కిషన్ ను టీఎన్జీవో జిల్లా కమిటీ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు . ఆయనను ఘనంగా సన్మానించారు మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన ఎస్ కిషన్ ను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి డి పి ఓ తో మాట్లాడుతూ, పంచాయతీ వింగ్ ఉద్యోగులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. డి పి ఓ మాట్లాడుతూ, పంచాయతీ వింగ్ ఉద్యోగులు విధి నిర్వహణలో కష్టపడుతూ మన పంచాయతీరాజ్ వింగ్ లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని ఎల్లప్పుడూ పంచాయతీ వింగ్ ఉద్యోగులకు నా వంతు సహాయ సహకారం ఉంటుందనీ తెలిపారు .ఈ సన్మాన కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్



అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారీ సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుపతి రాంకుమార్ నరేందర్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పనులు వేగవంతం చేయాలి

పంప్ హౌస్‌లను తనిఖీ చేసిన సింగరేణి డైరెక్టర్



జైపూర్ ఆగస్టు 3 ప్రజా జ్యోతి సింగరేణి సంస్థలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని మరింత విస్తరించేందుకు చేపట్టిన సోలార్ ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ (ఈ.ఎం) ఎం. తిరుమలరావు అధికారులను ఆదేశించారు. సోమవారం దేవులవాడ, చెన్నూరు 2 టీఎంసీ పంప్ హౌస్‌లలో సమగ్ర క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించిన ఆయన కొనసాగుతున్న పనులను పరిశీలించి పలు కీలక సూచనలు చేశారు.పర్యటన సందర్భంగా ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్. చిరంజీవి, జీఎం (ఈ.ఎం) వాటర్ సప్లై అండ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ కొండారెడ్డి శ్రీనివాసులు, జీఎం ఎం. మదన్ మోహన్ డైరెక్టర్‌కు స్వాగతం పలికారు.దేవులవాడ, చెన్నూరు 2 టీఎంసీ పంప్ హౌస్‌లలో ఏర్పాటు చేస్తున్న 500 కేడబ్ల్యూపీ రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ల ఇన్‌స్టాలేషన్, కమిషనింగ్ పనులను క్షుణ్ణంగా పరిశీలించిన డైరెక్టర్, పనులను వేగవంతం చేసి ఆగస్టు 25, 2026 నాటికి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థలో విద్యుత్ వ్యయాన్ని తగ్గించడంతో పాటు హరిత ఇంధన వినియోగాన్ని పెంచే దిశగా ఈ ప్రాజెక్టులు కీలకంగా మారనున్నాయని పేర్కొన్నారు.అనంతరం ఇరు పంప్ హౌస్‌లలోని పంపింగ్ వ్యవస్థలు, విద్యుత్ పరికరాలు, నిర్వహణ విధానాలను సమీక్షించిన ఆయన, ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల పాటు పంప్ హౌస్‌లు పనిచేసేలా అన్ని యంత్రాలను అత్యుత్తమ స్థితిలో ఉంచాలని సూచించారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ.ఎం) పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిరంతర పర్యవేక్షణతో వ్యవస్థల పనితీరును మెరుగుపరచాలని ఇంజినీరింగ్ బృందాలను ఆదేశించారు.ఈ పర్యటనలో ప్లాంట్ ఈడీ సీహెచ్. చిరంజీవి, జీఎం (ఈ.ఎం) వాటర్ సప్లై అండ్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ కొండారెడ్డి శ్రీనివాసులు, డిప్యూటీ ఎస్ఈ (సోలార్)సందీప్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే.



లక్షెట్టిపేట, ఆగష్టు 3(ప్రజాజ్యోతి): ఇటీవల మృతి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సోమవారం పరామర్శించారు. గంపలపల్లిలోని రాందేని పెద్ద వెంకటేష్ తండ్రి అయినటువంటి రాందేని మల్లేష్, మోదెలలోని పాదం శ్రీనివాస్ తండ్రి అయినటువంటి పాదం లింగయ్య, వెంకట్రావ్ పేట్ కు చెందిన నలిమేల పోచమల్లు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులను మనోధైర్యంతో ఉండాలని,ఆ దేవుని కోరుకుంటున్నట్లు, వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడిన ప్రతి కార్యకర్త, నాయకుని బాధ్యత నాదేనని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాగభూషణం, పూర్ణ చందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి-నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాతరాజు రాజేష్, మడిపెల్లి స్వామి, సురేష్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టైగర్ జోన్ రద్దుపై అసెంబ్లీలో తీర్మానం చేయాలి

కేంద్రాన్ని మేము ఒప్పిస్తాము

నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్

జన్నారం,ఆగస్టు3(ప్రజాజ్యోతి)కవ్వాల్ టైగర్ జోన్ రద్దు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే చర్యలు ప్రారంభించాలని నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే 'టైగర్ జోన్ వద్దు' అని తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపినట్లయితే, దానిని కేంద్రం వద్ద ఆమోదింపజేయడానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని రితీష్ రాథోడ్ తెలిపారు. తమ పార్టీకి చెందిన 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు టైగర్ జోన్‌ను రద్దు చేయించడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, ఇకపై ఆలస్యం చేయాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. నడుస్తున్న ఈ శాసనసభ సమావేశాల్లోనే తీర్మానం ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్‌తో పాటు రాష్ట్ర అటవీశాఖ మంత్రి, ముఖ్యమంత్రిని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు ఆదివారం రోజున అటవీ శాఖ



అధికారులు దాడి చేసిన ఇంధనపెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నాయకపుగూడ కుటుంబాలను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన్ రావు, రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అజ్మీర బద్రి నాయక్, నిర్మల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొంతం శంకరయ్య,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బెదద గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి బుర్ర గడ్డ జగన్, పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు బోడ తిరుపతి,బిజెవైఎం మండల అధ్యక్షుడు కందుల రమేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు రాజారావు, గూడ గంగాధర్, శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది

# భద్రతా పక్షోత్సవాల్లో శ్రీరాంపూర్ ఏరియాకు అగ్రస్థానం

### 17 బహుమతులతో సింగరేణిలోనే ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణం

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్





మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):56వ వార్షిక భద్రతా పక్షోత్సవాల బహుమతుల ప్రదానోత్సవంలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణిలోనే అత్యధికంగా 17 బహుమతులు సాధించి ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని, ఈ బహుమతులు ఏరియాలో భద్రతకు ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ--3 , 3ఏ గనిలో నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ఇటీవల రామగుండం ఏరియా--1 లో జరిగిన 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాల బహుమతుల ప్రదానోత్సవంలో ఎస్ఆర్‌పీ--3 , 3ఏ గని గ్రూప్--3 విభాగంలో ఓవరాల్ ప్రథమ బహుమతితో పాటు ఫస్ట్ ఎయిడ్ విభాగంలోనూ ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా సేఫ్టీ కమిటీ సభ్యులకు, ఫస్ట్ ఎయిడ్ బృందానికి జీఎం మునిగంటి శ్రీనివాస్ బహుమతులు, కప్‌లను అందజేశారు. గనికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంలో విశేష కృషి చేసిన సేఫ్టీ కమిటీ సభ్యులు, ఫస్ట్ ఎయిడ్ బృందానికి ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు కూడా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగినప్పుడు లోపాలను సరిదిద్దడంతో పాటు, మంచి పనితీరు కనబరిచిన వారిని అభినందించినప్పుడే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. 56వ వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సింగరేణి సంస్థ మొత్తం 71 బహుమతులు సాధించగా, అందులో 17 బహుమతులతో శ్రీరాంపూర్ ఏరియా



అగ్రస్థానంలో నిలవడం విశేషమన్నారు. ఇటీవల హాలేజ్, ఎలక్ట్రికల్, ఎక్స్‌ప్లోసివ్ విభాగాల్లో వరుస ప్రమాదాలు జరగడం ఆందోళనకరమని, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రతి ఉద్యోగి అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, రానున్న భద్రతా పక్షోత్సవాల్లో శ్రీరాంపూర్ ఏరియా మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రవికుమార్, మేనేజర్ వెంకటరావు, ఏఎస్‌వో విజయ్‌కుమార్, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి బాజీ సైదా, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కె సమ్మయ్య, రక్షణ అధికారి మహేందర్, సంక్షేమ అధికారి వెంకన్న, పిట్ సెక్రటరీ మురళీ చౌదరి, అధికారులు, మైనింగ్ సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి






మంచిర్యాల జిల్లా కుమార్ దీపక్

**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల "ప్రజావాణి" కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతి రామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి సోమవారం దరఖాస్తులను స్వీకరించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ లోని 5వ వార్డు సభ్యుడు ఏనుగు జనార్ధన్ రెడ్డి తన దరఖాస్తులో గ్రామ సర్పంచ్ ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు, గ్రామపంచాయతీ తీర్మానం చేయకుండా ఏకపక్షంగా పంచాయతీ భవనాన్ని కూల్చివేసి, కార్యాలయ రికార్డులను భద్రపరచకుండా నిర్లక్ష్యం చేయడంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని జవహర్ నగర్ కు చెందిన దేవి సుమలత తన కుమారుడికి 5వ తరగతిలో సీటు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం వేలాల గ్రామానికి చెందిన ప్యాగ శారద తన తాత సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేయగా 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, 2020లో సాదా బైనమా పై దరఖాస్తు చేసుకున్నామని, పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన లక్కాకుల నర్సింగం తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి రికార్డులలో సీలింగ్ పట్టాగా చూపుతోందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని అభినవ కాలనీ వాసులు తమ కాలనీలో రహదారి నిర్మాణం, నీటి నిల్వల నివారణ, వీధి దీపాల ఏర్పాటు, కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సేదం సంతోష తాము సాదాబైనమా కొరకు మీ-సేవ లో దరఖాస్తు చేసే సమయంలో జరిగిన పొరపాటును సవరించేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కు చెందిన వేల్పుల ఐలయ్య దివ్యాంగుడు అయిన తన 3 వీలర్ దివ్యాంగుల వాహనం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 70 దరఖాస్తులు అందరిని, దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతి రామ్, ట్రైనీ కలెక్టర్ వలియత్ అలీ లతో కలిసి బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "10 కోట్ల నశా ముక్తి ప్రతిజ్ఞ మహా అభియాన్--2026" గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాల వ్యసనానికి దూరంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 6 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న మహా అభియాన్‌లో భాగంగా జిల్లాలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, సామాజిక సంస్థలలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు, వ్యసన రహిత భారతదేశం కోసం జాతీయ ప్రతిజ్ఞ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలనే ఎస్‌సీఎంకేఎస్ బీఎంఎస్ పోరాటం ఫలించింది

అప్పాని శ్రీనివాస్, అధ్యక్షులు, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎస్‌సీఎంకేఎస్--బీఎంఎస్)

**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):**సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఎస్‌సీఎంకేఎస్--బీఎంఎస్) తరఫున కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన బొగ్గు గనుల బ్లాకుల వేలంలో మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కే కేటాయించాలని మొదటి నుంచే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి కి సంఘం నాయకత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లు సంఘం అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల ఉద్యోగ భద్రత, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఆయన అన్నారు. ఈ నిర్ణయం వల్ల సింగరేణికి దీర్ఘకాలిక బొగ్గు నిల్వలు లభించడంతో పాటు సంస్థ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని, వేలాది మంది కార్మికుల ఉపాధి భద్రత బలోపేతం అవుతుందని, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. సింగరేణి సంస్థను ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో, కార్మికుల అభిప్రాయాలను గౌరవిస్తూ మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే



కేటాయించాలని ఎస్‌సీఎంకేఎస్--బీఎంఎస్ నిరంతరం కృషి చేసిందని పేర్కొన్నారు. ఆ ప్రయత్నాలకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారి చొరవతో నేడు సానుకూల ఫలితం లభించడం పట్ల సంఘం హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా సింగరేణికి అవసరమైన అన్ని కొత్త బొగ్గు బ్లాకులు, గనుల విస్తరణలు, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికే ప్రాధాన్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎస్‌సీఎంకేఎస్--బీఎంఎస్ గా కారుతున్నామని తెలిపారు.

## కిష్టంపేట పాఠశాలలో విద్యార్థులకు భద్రత, సైబర్ నేరాలపై షీ టీమ్స్ అవగాహన సదస్సు



**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో సోమవారం చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ సిబ్బంది మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం సేవలందిస్తున్నాయని తెలిపారు. షీ టీమ్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ నేరాలకు సంబంధించిన మోసపూరిత సందేశాలు, అనుమానాస్పద లింకులు, అపరిచితుల ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు లేదా వేధింపులు ఎదురైన వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని, అలాగే రామగుండం షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 8712659385లకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ కానిస్టేబుళ్లు వనిత, సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పరిష్కారం

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలకు సత్వర, పారదర్శక, నిష్పక్షపాత పరిష్కారం అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులకు న్యాయం చేయడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి సమస్యలు లేదా ఇబ్బందులు ఎదుర్కొన్నా భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని, ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు రామగుండం పోలీసు శాఖ కట్టుబడి ఉందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# 15 ఏళ్ల బాలికపై ఆన్‌లైన్ వేధింపులు ఆందోళనకరం

## కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో సమాధానం చెప్పాలి

## ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):** 15 ఏళ్ల మైనర్ బాలికపై సోషల్ మీడియా వేదికగా జరిగిన ఆన్‌లైన్ వేధింపులు ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలిచాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. ఒక సోషల్ మీడియా పోస్టు లేదా రీల్ చేసినందుకే బాలికపై అత్యాచార, ప్రాణహాని బెదిరింపులు చేయడం అత్యంత దురదృష్టకరమని, బాధ్యులపై వెంటనే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్‌కు హాజరై ప్రజల తరఫున సభ్యులు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజా జీవితానికి సంబంధించిన ఆరోపణలు, వివాదాస్పద అంశాలపై పారదర్శకంగా స్పందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. మహిళల భద్రత పేరుతో "బేటీ బచావో" వంటి నినాదాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం, మహిళలు, బాలికలపై జరుగుతున్న ఆన్‌లైన్ వేధింపుల విషయంలో కూడా అదే స్థాయిలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని వంశీ కృష్ణ అన్నారు. మైనర్ బాలికను క్షమాపణ చెప్పేలా ఒత్తిడి చేయడం, బెదిరింపులకు గురిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధారణ ప్రజలను పర్యవేక్షించడానికి కాకుండా, నేరాలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు వినియోగించాలని సూచించారు. పార్లమెంట్‌లో ప్రజల తరఫున అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన సమయంలో అసలు అంశాలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలు, మహిళల భద్రత, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు .

# రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం





## మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 3 (ప్రజా జ్యోతి)** రైతు సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని బెదోడ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్ట పోయిన పంటలను మాజీ మంత్రి జోగు రామన్న సోమ వారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ, బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా కూడా దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి ఏడాది అతివృష్టి కారణంగా పెన్ గంగా పరీవాహక ప్రాంతంలో 20 వేల ఎకరాలకు పైగా పంటలు దెబ్బతింటున్నా ప్రభుత్వం రైతుల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత మూడు నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పంటలు పూర్తిగా నీటమునిగి రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే బాధిత రైతులను పరామర్శించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటివరకు నష్ట పోయిన పంటలపై కేంద్రబృందాలు సర్వేలు నిర్వహించక పోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పంట నష్టపరిహారంగా ఎకరాకు రూ. 10 వేల చొప్పున అందించగా, ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎకరాకు రూ. 25 వేల నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి, నేడు ఆ హామీని నిలబెట్టుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అలాగే రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం భరిస్తుందని ఎన్నికల ముందు ప్రకటించి, ఇప్పుడు అదే రైతులను మోసం చేయడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల పక్షాన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రౌతు మనోహర్, ప్రమోద్ రెడ్డి, సతీష్ పవార్, గంభీర్, దేవన్న, విప్పిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మందబోగుడ గ్రామస్తులు



**నేరడిగొండ ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్-ఛార్జ్ ఆడే గజేందర్ తెలిపారు. సోమవారం నేరడిగొండ మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో, బోథ్ మండలం మందబొగుడ గ్రామానికి చెందిన 15 మంది గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆడే గజేందర్ కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ... "కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచే ప్రజా పార్టీ. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది. పార్టీని నమ్ముకుని వచ్చిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, సముచిత గౌరవం లభిస్తాయి. కాంగ్రెస్ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ఉన్న నమ్మకంతోనే తాము పార్టీలో చేరుతున్నట్లు నూతనంగా చేరిన సభ్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుమారి పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, అందురు సర్పంచ్ పృథ్వీ, నక్కలవాడ సర్పంచ్ నవీన్, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి, నాయకులు జాదవ్ ఉమేష్, సుభాష్, మురళి, సంజీవ్, రమేష్, సద్దాం, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు

### ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్



**ఖానాపూర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో నెలకొన్న అనేక గుంపులు గుంపుల కోతుల వల్ల ప్రజలు అనేక రకమైన సమస్యలకు ప్రమాదాలకు గురవుతున్నా ప్రశాంత్ తో పాటు పట్టణ వాసు పలుసార్లు విన్నవించిన మేరకు నివారణకు చర్యలు చేపట్టామని మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ అన్నారు ఈ మేరకు మున్సిపల్ పాలకవర్గం కోతులు పట్టే సిబ్బందితో కోతులను పట్టించి ఇతర ప్రాంతాలకు తరలించ చర్య తీసుకున్నామని అన్నారు పట్టణంలో కోతుల బెడద ఎక్కువగా ఉండడంతో ప్రజలు అనేక రకమైన ఇబ్బందులకు ప్రమాదాలకు గురవుతున్నారని ఖానాపూర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో కోతులను పట్టి పునరావాస కేంద్రాలకు పంపించినందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని త్వరలోనే పూర్తిస్థాయిలో కోతుల బెడద లేకుండా చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముహమ్మద్ షోయబ్ హుస్సేన్ కౌన్సిలర్ నాయకులు ప్రకాష్ గౌడ్ పట్టణ అధ్యక్షులు మనోజ్ మల్లేష్ అజీమ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు డబుల్ డెస్క్ బెంచీల వితరణ



**సిరికొండ, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** సిరికొండ దివంగత మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి షేక్ అన్వర్ హుస్సేన్ జ్ఞాపకార్థం సిరికొండ మండల కేంద్రములోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కుటుంబ సభ్యులు డబుల్ డెస్క్ బెంచీలు వితరణ చేశారు. దాదాపు రూ.50 వేల విలువైన 9 డబుల్ డెస్క్ బెంచీలను వితరణ చేశారు. కుటుంబ సభ్యులు అన్వర్ హుస్సేన్ కుమారులు ఖలీల్, అజ్జు, సోదరుడు మాజీ సర్పంచ్ ఎస్ కె బషీర్‌ల. చేతుల మీదుగా ఈ బెంచీలను పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో. ప్రస్తుత సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రేయ తోపాటుఅధికారులు.ప్రజాప్రతినిధులతో కలిసి వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డు దత్తాత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పా ఠశాలల్లో ప్రైవేట్ కు దీటు గా మెరుగైన వసతులు కల్పిస్తున్నామని, తల్లి దండ్రులు తమ పిల్లలను సర్కారీ బడులకే పంపాలని సూచించారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని చారిత్రాత్మకంగా నిర్వహిద్దాం!

**జెండా.. ఇంటింటా ఆదివాసీ సంస్కృతి**

**ఆగస్టు 9న ఆదివాసీ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పాలి**



**ఆసిఫాబాద్ ఆగస్టు 3 ప్రజాజ్యోతి** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించి చారిత్రాత్మకంగా నిలపాలని తుడుం దెబ్బ వాంకిడి మండల కమిటీ, సర్పంచుల సంఘం, రాయి సెంటర్ కమిటీ పిలుపునిచ్చాయి. వాంకిడి మండల ఆదివాసీ భవన్‌లో తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ నాయకులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం వేడుక కాదని, ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే మహత్తరమైన రోజని నాయకులు పేర్కొన్నారు. మండలంలోని ప్రతి ఆదివాసీ గ్రామంలో జెండా ఆవిష్కరించి, సంప్రదాయ దుస్తులు ధరించి, తుడుం దెబ్బలు, డోలు వాయిద్యాలు, జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యువజన ర్యాలీలతో వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ భాష, సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి కుటుంబం వేడుకల్లో భాగస్వామ్యం కావాలని సూచించారు. ముఖ్యంగా యువత తమ మూలాలను గౌరవిస్తూ ఆదివాసీ సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. మహిళలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మేధావులు, సామాజిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి గ్రామంలో ఆదివాసీ జెండా రెపరెపలాడేలా, ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొనేలా ఆగస్టు 9న వేడుకలు నిర్వహించి ఆదివాసీల ఐక్యత, సంస్కృతి, స్వాభిమానాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలని తుడుం దెబ్బ మండల కమిటీ, సర్పంచుల సంఘం, రాయి సెంటర్ కమిటీ నాయకులు కోరారు.

## చిన్న జీయర్ స్వామి పుట్టినరోజు సందర్భంగా వడ్యాల్ లో శోభాయాత్ర



**లక్ష్మణ చాంద, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** మండలంలోని వడ్యాల్ గ్రామంలో సోమవారం రోజున చిన్న జీయర్ స్వామి 70వ పుట్టిన రోజు సందర్భంగా తిరు నక్షత్ర శ్రీరామ హృదయ పారాయణ ఊరేగింపు శోభాయాత్రను నిర్వహించారు. రామాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం ఆలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర గ్రామ వీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. శ్రీరామ హృదయ కలశం వెళ్లాలి. ప్రతి ఒక్కరి ఇంట్లో విష్ణు సహస్రనామం పారాయణం చేయాలి అని సంకల్పించడం జరిగింది. అందులో భాగంగా కార్యక్రమాలు ప్రతి రాష్ట్రం ప్రతి జిల్లా ప్రతి గ్రామం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్, విడిసి కోశాధికారి చల్ల రాజేంద్రప్రసాద్, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి



**లక్ష్మణ చాంద, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై దృష్టి సారించాలని లక్ష్మణ చాంద వ్యవసాయ అధికారి బి. నాగరాజు అన్నారు. సోమవారం రోజున బోరిగం, న్యూ కంజర్ గ్రామపంచాయతీ యందు రైతులతో గ్రామసభ కార్యక్రమాలను నిర్వహించారు. సూపర్ ఎల్ నినో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షాలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. రైతులకు యూరియా బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి సూచనల మేరకు 14 మంది రైతులు 34 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటను పెట్టుకుంటామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు కోరి పెల్లి మల్లికార్జున్ రెడ్డి, మోహన్ రెడ్డి, తెలిపారు ఏ వో నాగరాజు, ఏ ఈ ఓ మౌనిక, రాజేశ్వర్ రెడ్డి, చిన్నయ్య, నరేష్, సంజీవ్, రాములు పంచాయతీ సెక్రెటరీ షబానా, ఆయిల్ ఫామ్ క్లస్టర్ అధికారి విష్ణు, రైతులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### -- గంజాయికి "నో" చెప్పాలి

### గంజాయి, గుడుంబా, గుట్కా తదితర మత్తు, నిషేధిత పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### ఐడీఓసీలో గంజాయి, మాదకద్రవ్యాలు, గుడుంబా, గుట్కా నియంత్రణపై

### సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ,జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగస్టు 3 ,( ప్రజాజ్యోతి ).** ఈరోజు నిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసి)లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, గుడుంబా, గుట్కా తదితర నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయం, వినియోగం నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యంతో పాటు యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయికి "నో" చెప్పి ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు యువతపై ప్రత్యేక శ్రద్ధ వహించి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు."గంజాయికి 'వద్దు' అని చెప్పండి జీవితాన్ని ఎంచుకోండి, స్వేచ్ఛను ఎంచుకోండి."అనే సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. గంజాయి, గుడుంబా, గుట్కా తదితర నిషేధిత పదార్థాల అక్రమ రవాణా, తయారీ, నిల్వ, విక్రయాలను అరికట్టేందుకు పోలీస్, ఎక్సైజ్ తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలు, గుడుంబా, గుట్కా తదితర నిషేధిత పదార్థాలకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు.మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీస్, ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. అన్ని శాఖల సమన్వయం, ప్రజల సహకారంతో "మాదకద్రవ్య రహిత నిర్మల్ జిల్లా" సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ పీఎఫ్ బిల్లు 2025ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

## ఏఐసీపీఏ కేంద్ర కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్

**మంచిర్యాల, 3 ఆగస్టు (ప్రజాజ్యోతి):**ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో "కోల్ మైన్స్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అండ్ మిస్సెలేనియస్ ప్రావిజన్స్ బిల్లు--2025"ను ప్రవేశపెట్టి త్వరితగతిన ఆమోదింపజేయాలని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐసీపీఏ) కేంద్ర కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దేశ పారిశ్రామికాభివృద్ధి, ఇంధన భద్రతలో బొగ్గుగని కార్మికులు, ఉద్యోగులు, అధికారులు కీలక పాత్ర పోషించారని పి.కె. సింగ్ రాథోర్ పేర్కొన్నారు. వారి సేవలకు తగిన గౌరవం కల్పించేలా పదవీ విరమణ అనంతరం ఆధునిక, పారదర్శక, సమానత్వంతో కూడిన సామాజిక భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ), కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998కు సంబంధించిన సమస్యలపై గతంలో పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి వినతులు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ప్రతిపాదిత బిల్లుపై ఉద్యోగులు, అధికారులు, పెన్షనర్లు, ఇతర భాగస్వాములతో విస్తృతంగా చర్చించి తమ సూచనలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు .ఈ సందర్భంగా ఏఐసీపీఏ తరఫున మూడు ప్రధాన డిమాండ్లను ఆయన కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో కోల్ మైన్స్ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ అండ్ మిస్సెలేనియస్ ప్రావిజన్స్ బిల్లు--2025ను ప్రవేశపెట్టాలని, ఏఐసీపీఏ, ఏఐఏసీఈతో పాటు ఇతర భాగస్వాములు సమర్పించిన విలువైన సూచనలను బిల్లులో




పొందుపరచాలని కోరారు. అలాగే బొగ్గు గని ఉద్యోగులు, పెన్షనర్లకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ సంస్కరణలను జాప్యం లేకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త చట్టంతో పాటు కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998ను సమగ్రంగా పునర్వ్యవస్థీకరించాలని, తక్కువ పెన్షన్ పొందుతున్న వేలాది మంది పెన్షనర్లకు న్యాయం జరిగేలా పెన్షన్ పెంపు, ద్రవ్యోల్బణానికి అనుసంధానమైన డియర్నెస్ రిలీఫ్ (డీఆర్) అమలు, పెన్షన్ ఫండ్ దీర్ఘకాలిక స్థిరత్వంపై నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని పి.కె. సింగ్ రాథోర్ కోరారు. దేశ అభివృద్ధికి జీవితాంతం సేవలందించిన బొగ్గు గని ఉద్యోగులు, అధికారులు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఈ చట్టం, పెన్షన్ సంస్కరణలు అత్యవసరమని పి.కె. సింగ్ రాథోర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అటవీశాఖ కు వ్యతిరేకంగా సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేస్తాం.



## ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం,ఆగస్టు3(ప్రజాజ్యోతి)** అటవీశాఖ అధికారులు వారి తీరు మార్చుకోకపోతే వారికి వ్యతిరేకంగా ఖానాపూర్ నియోజకవర్గం లో ఒక సామ్రాజ్యాన్నే ఏర్పాటు చేస్తామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో సోమవారం రోజున కుల సంఘాలతో, అఖిలపక్ష నాయకులతో, వ్యాపారస్తుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ అటవీ శాఖ అధికారుల తీరు మార్చుకోవాల ని నాయకపు కూడా ఆదివాసీలపై చేయి చేసుకున్న ఇంధనపెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని, అంతేకాకుండా తపాలాపూర్, ఉడుంపూర్,ఖానాపూర్ రేంజ్ అధికారులపైన కూడ చర్యలు తీసుకోవాలని లేనియెడల కవ్వాల్ టైగర్ జోన్ ఎక్కడైతే ప్రారంభ మైందో అక్కడి నుండే అనగా జన్నారం మండల కేంద్రం నుండే వ్యతిరేక సామ్రాజ్యానికి ఏర్పాటుకు పునాది వేస్తానని అన్నారు. అడవిలోకి మమ్మల్ని రానివ్వ కుంటే రెవెన్యూ భూములలోకి మీరెలా వస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసమే గాని, సిసి రోడ్ల నిర్మాణం కోసం గాని ఈ రోజు పక్కనే గోదావరి ఉన్న ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తీసుకురాలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ముందు ముందు కూడా అటవీ శాఖ అధికారులు ఇలాగే ప్రవర్తిస్తే వ్యతిరేక సామ్రాజ్యం ఏర్పాటు తో పాటు సహాయ నిరాకరణ ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ ఉద్యమం కేవలం ఖానాపూర్ నియోజకవర్గా నికి మాత్రమే కాకుండా రాష్ట్రమంతటా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు నందు నాయక్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుదిరే వెంకట్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వివిధ గ్రామాల సర్పంచులు కుల పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# ఖానాపూర్ తాసిల్ కార్యాలయంలో ప్రజావాణి



ఖానా పూర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి ) ప్రతి సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ నిర్వహించే ప్రజావాణికి అనుసంధానం గా అన్ని మండల తాసిల్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమం ఖానాపూర్ తాసిల్దార్ సుజాత ఆధ్వర్యంలో జరిగింది జిల్లాలో వచ్చే ఫిర్యాదుల్లో ఈ ప్రాంత సమస్య ఉంటే వెంటనే స్పందించడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు ఇందులో ఎంపీడీవో రాథోడ్ రాధా తో పాటు పలు శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సహజ వ్యవసాయంతోనే రైతులకు మేలు: బీసీఐ ప్రతినిధులు

**--సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలి**



**నేరడిగొండ ఆగస్టు 03 (ప్రజాజ్యోతి):**బీసీఐ ఆధ్వర్యంలో ఐఎన్‌టీఎల్-32 ప్రాజెక్టు పరిధిలోని కుంటాల (బి) గ్రామపంచాయతీ కేశవపూర్‌లో రైతులకు వావిలాకు కషాయం తయారీ, దాని వినియోగం, ప్రయోజనాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీఐ ప్రతినిధులు మాట్లాడుతూ పత్తి పంటను ఆశించే పలు రకాల చీడపీడలను నివారించడంలో వావిలాకు కషాయం సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. రసాయన పురుగుమందుల వాడకాన్ని తగ్గించి, రైతులు ఇలాంటి సహజసిద్ధమైన పద్ధతులను అలవాటు చేసుకోవాలని సూచించారు

**వావిలాకు కషాయం ప్రయోజనాలు:**

తక్కువ ఖర్చుతో రైతులే స్వయంగా ఈ కషాయాన్ని తయారు చేసుకోవచ్చు. ఇది పర్యావరణానికి, నేల తల్లికి ఎలాంటి హాని కలిగించదు. చీడపీడల ప్రారంభ దశలోనే ఉదయం లేదా సాయంత్రం వేళల్లో పిచికారీ చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఒకవేళ పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మాత్రమే రసాయన మందులు వాడాలి.అనంతరం సామాజిక మానిటరింగ్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, బీసీఐ కార్యక్రమాల అమలు, నెట్‌వర్క్ బలోపేతం, రైతుల వ్యవసాయంపై చర్చించారు. క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేసిన డెమో ప్లాట్‌ను పరిశీలించి పంట పరిస్థితులపై రైతులకు పలు సూచనలు చేశారు.

**బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పిలుపు:**

ఇదే క్రమంలో గ్రామ ప్రజలకు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు. పిల్లలను పనులకు పంపకుండా, తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీయూ మేనేజర్, బీసీఐ సిబ్బంది రవీందర్, ఇందల్, రాములు, సాయికుమార్, స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్, లీడ్ ఫార్మర్లు, గ్రామ రైతులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పొన్కల్ లో అభివృద్ధి పనులపై గ్రామ సభ



**మామడ ఆగస్టు 04 ( ప్రజా జ్యోతి)** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో2026–27 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామ సభలో నిర్ణయించారు. 16వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్, ఎస్ఎఫ్టీ, జనరల్ ఫండ్, శ్రీ నిధి మొదలగు వాటి అంశాల గురించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామసభలో చర్చించారు. గ్రామంలో అంటూ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఎన్ఎం స్వరూప రాణి, గంగమణి తెలిపారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు, మురికి కాలువలు మొదలగు అభివృద్ధి పనులను గురించి చర్చించారు. ఈ గ్రామ సభలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి – రాజారెడ్డి, ఉప సర్పంచ్ పార్ పెల్లి రాజారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు,గ్రామ అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, మరియు వివిధ పార్టీల నాయకులు యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భగవన్నామమే దివ్యౌషధం

**శ్రీరామ హృదయం శోభాయాత్ర**

**వికాసతరంగిణి నిర్మల్ శాఖ బాధ్యులు సునీత దాస్యం**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగస్టు 3 ,( ప్రజాజ్యోతి ).** యాంత్రికమైన జీవితంలో భగవన్నామ స్మరణ దివ్యౌషధంలా ఉపకరిస్తుందని వికాసతరంగిణి జిల్లా బాధ్యులు సునీత దాస్యం అన్నారు. కుంటాల మండలంలో సోమవారం చిన్న జీయ్యరు స్వామి మార్గ నిర్దేశంతో శ్రీరామ హృదయం కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రకృతి అంతా భగవనమయమే నని ఆమే వివరించారు. స్వామి స్మరణ హృదయ స్పందనను సంరక్షిస్తుందన్నారు. జీవితం సాఫీగా సాగాలంటే ఆధ్యాత్మికతే సరైన మార్గమని పునరుద్ఘాటించారు. ఓలా గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారుల రామసంకీర్తన అలరించింది. అందకూర్, అంబకంటి, గోల్లమాడలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓల సర్పంచి కట్ట రవి, భగవాన్ జోషి,కుంటాల శ్రీ కృష్ణ మందిరం అర్చకులు శ్రీకాంత్ వికాసతరంగిణి నిర్మల్ శాఖ భాధ్యులు సునీత దాస్యం ,ఇందిరా వసంత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యం

**సామాజిక న్యాయం, మహిళా ప్రాధాన్యతతో మండల కమిటీల ఏర్పాటు**

**పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకూ తగిన గుర్తింపు**

**ఆగస్టు 15 లోగా కమిటీల ప్రక్రియ పూర్తి కావాలిమాజీ ఎంపీ సోయంబాపు రావు**





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 3, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయి లో బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త నడుం బిగించాలని మాజీ ఎంపీ సోయం బాపు రావు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా చేప ట్టిన 'సంఘటన్ శ్రీజన్ అభియాన్ ' కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపీ సోయం బాపూరావు ఆదిలాబాద్ జిల్లా లో విస్తృత పర్యటన చేపట్టారు. జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ముఖ్య సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కమిటీల ఏర్పాటు, పార్టీ బలోపేతం పై స్థానిక నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సోయం బాపూరావు మాట్లాడుతూ నూతన మండల కమిటీల నియామకంలో ఎలాంటి వర్గ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకొనిపోవాలని, సామాజిక న్యాయం పాటిస్తూ పారదర్శకంగా కమిటీలను సిద్ధం చేయాలని సూచించా రు.ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షునితో కలిపి మొత్తం 21 మంది సభ్యులు ఉండాలని, ఇందులో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు (జనరల్ సెక్రటరీలు), ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. పార్టీ కమిటీలలో మహిళా నాయకులకు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ మా ర్కెట్ కమిటీ డైరెక్టర్ల అను భవాన్ని ఉపయోగించు కు నేలా ప్రతి మండలంలో 'పా లిటికల్అఫైర్స్కమిటీ' (పిఏసి)ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని, గడువు విధించారు. అలాగే గ్రామస్థాయి పూర్తిస్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలపై అంకితా భావంతో పనిచేసే ప్రతి నా యకుడిని, కార్యకర్తను పార్టీ అధిష్ఠానం ఖచ్చితంగా గుర్తించి తగిన గౌరవం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి సాజిద్ ఖాన్,మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాధవ్ పటే ల్, గిమ్మ దీపక్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సెడ్మకి ఆనందరావు, యూత్ కాంగ్రె స్ రాష్ట్ర సెక్రెటరీ శాంతన్ రావు,జిల్లా జనరల్ సెక్రటరీలు గౌలి సంజీవ్ కుమార్, మల్యాల కరుణాకర్, అక్తర్ అలీ లక్ష్మ రెడ్డి, మాజీ టీటీ డీ బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండల అధ్యక్షుడు వెంకట్ యాదవ్, జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, అదిలాబాదు రూరల్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఎల్టి భోజ రెడ్డి, మా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ దూబే, మాజీ జడ్పీటీ సీ కొండా గంగాధర్,పొచ్చేరా సర్పంచ్ గంగన్న, అంకోలి గ్రామ సర్పంచ్ మాడవి కిషన్, ఎస్ఎస్ఎల్ జిల్లా సె క్రెటరీ పుంద్ర నర్సింగ్, అది లాబాద్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలు, మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# టీఎన్జీవోఎస్ బోథ్ నూతన కమిటీ ఎన్నిక




**బోథ్, ఆగస్టు 3, ( ప్రజా జ్యోతి )** తెలంగాణ నాన్– గేజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవోఎస్ ) బోథ్ యూనిట్ నూతన కమిటీ ఎన్నికలను సోమవారం ఎన్నుకున్నారు. ఎన్నికలను బోథ్ మండల కేంద్రంలోని సబ్ ట్రెజరీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా జీ. నితిన్ కుమార్ వ్యవహరించారు. టీఎన్జీవోస్ బోథ్ యూనిట్ అధ్యక్షుడిగా ఏ.శ్రవణ్ కుమార్, సెక్రటరీగా టి. రాకేష్, ఉపాధ్యక్షులుగా సాయి కృష్ణ, కే.రాము, భీమ్ సింగ్, పుష్పలత, జాయింట్ సెక్రెటరీలుగా బి. చైతన్య, పి. శ్రీహరి, ఎ. సుష్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ. సునీల్ కుమార్, కోశాధికారిగా ఏ.మోహన్ బాపూజీ, పబ్లిక్ సెక్రెటరీగా కే. రవి, ఈసీ మెంబర్లుగా బి.లక్ష్మి, రాజేంద్ర రాథోడ్, కృష్ణ పాల్, విజయ్ కుమార్, ప్రభాకర్, సంతోష్ రమేష్ బాపు రావు, ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన సభ్యులను ముఖ్య అతిథి గా విచ్చేసిన టీఎన్జీవో జిల్లా సెక్రెటరీ ఏ. నవీన్ కుమార్ శాలువాలతో సత్కరించి, నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపి నూతన కమిటీ సభ్యులు సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ఉద్యోగులు ఎదురుకుంటున్న సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతన కమిటీ కాలపరిమితి మూడు సంవత్సరాలు (2026 –2029 ) వరకు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్గా అసురీ ప్రవీణ్ కుమార్ అదిలాబాద్ రూరల్ అధ్యక్షులు, సహాయ ఎన్నికల అధికారిగా పవర్ సంజయ్ శరత్ సబ్ ట్రెజరీ అధికారి సాగర్ వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసులపై అటవీశాఖ దాడి హేయమైన చర్య

## పెంబి మండల కాంగ్రెస్ నాయకుల మండిపాటు
## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుకు డిమాండ్



**ఖానాపూర్ ఆగస్టు 3(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలో నీ అడవిలో గల ఒర్రె పారే నీటిలో ఆరుగురు యువకులు చేపలు పట్టడానికి వెళ్లిన గిరిజన కొలం గొండు ఆదివాసి యువకులను గొడ్డును బాదినట్లు అటవీశాఖ అధికారులు కొట్టడం హేయమైన చర్యని పెంబి మండల కాంగ్రెస్ నాయకులు సర్పంచులు తీవ్రంగా ఖండించారు మొదట బేస్ క్యాంపు సిబ్బంది వాచర్స్ యువకుల్ని పట్టి కొట్టి తిరిగి రేంజర్కు ఫోన్ చేసి ఫారెస్ట్ కార్యాలయంలో బంధించి విచక్షణ రైతంగా రేంజర్ సైతం దాడి చేసి ఆదివాసి అమాయక గిరిజనులతో కాళ్లు మొక్కించుకోవడం అహంకారానికి నిదర్శనం అని అధికార కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కావాలని ప్రతిపక్షాలు అండగా జరుగుతున్న చర్యనేనని అభివర్ణించారు ఆదివాసి గిరిజనుల పై దాడి చేసిన రేంజర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేసి విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఈ మేరకు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెంబి మండల పార్టీ అధ్యక్షులు గుడిసె రమేష్ యాదవ్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మల్లేపల్లి సత్యనారాయణ స్వామి ఆదివాసి సర్పంచులు టేకం నాగబాయ్ లక్ష్మణ్ వెడమ శేఖర్ భీమ్రావు పర్సు మాజీ సర్పంచ్ జగన్ రావు ఏఎంసీ డైరెక్టర్ మహేందర్ తదితరులు పాల్గొని,చర్యలు తీసుకున్నట్లయితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు

# చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తాం

### అటవీ శాఖ అధికారులను హెచ్చరించిన ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు



**ఖానాపూర్ ఆగస్టు 3( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం లో రోజురోజుకు పెరిగిపోతున్న అటవీశాఖ దాడులను నిరసిస్తూ టైగర్ జోన్ పేరా ఆదివారం ఆదివాసి ఆరుగురు యువకుల్ని విచక్షణ రహితంగా కొట్టి హింసించిన రేంజర్ తో పాటు సదరు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని ఖానాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సోమవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు చర్యలు తీసుకొని పక్షంలో భవిష్యత్తు కార్యాచరణ పై ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజూర సత్యం కార్యదర్శి అంకం రాజేందర్ కౌన్సిలర్ నిమ్మల రమేష్ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు జంగిల్ శంకర్,గొర్రె గంగాధర్ షబ్బీర్ భాష అమలు ఖాన్ జియా జన్నారం శంకర్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజు నాయక్ నవీన్ యాదవ్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం రాష మల్ల అశోక్ శేషాద్రి మధురే సత్యనారాయణ మడగల గంగాధర్ గాజుల గంగన్న తదితరులు పాల్గొన్నారు అటవీ శాఖ అధికారులు మొదటి నుంచి ఈ నియోజకవర్గంలో చిన్నచూపు చూస్తున్నారని ఆరోపిస్తూ 24 గంటల్లో సంబంధిత చర్యలు తీసుకున్నట్లయితే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# పెదోడి విజయం గ్రామానికి గర్వకారణం



## పల్లె నుంచి వైద్య విద్యలోకి గ్రామ విద్యార్థి ఘనంగా సన్మానించిన కుంటాల మండల మాజీ ఎంపీపీ జీవి రమణారావు



**కుంటాల ఆగస్టు 03(ప్రజాజ్యోతి)** కుంటాల మండలంలోని లింబా బీ గ్రామానికి చెందిన మచ్చల మచ్చేందర్ పద్మ దంపతుల కుమారుడు మచ్చల సాయితేజ ఇటీవల విడుదల అయిన నీట్ పరీక్ష ఫలితాల్లో 720 మార్కులకు గాను 420 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు ఈ సందర్భంగా కుంటాల మండలం మాజీ ఎంపీపీ రమణారావు ఘనంగా సన్మానించిన అభినందనలు తెలిపారు రమణారావు మాట్లాడుతూ ఈ విజయం కుంటాల మండలాలానికే ఆదర్శం అన్నారు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకొని ఎందరో విద్యార్థులు కష్టపడి బాగా చదవాలని కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని విద్యార్థికి మరి తల్లి దండ్రులను అభినందించారు ఈ కార్యక్రమంలో నాయకు లు గ్రామస్తులు పాల్గొన్నారు

**విద్యార్థి సాయితేజ మాట్లాడుతూ**

ఈ విజయం నాది మాత్ర మే కాదు నా తల్లి దండ్రుల ది నాకు మార్గనిర్దేశం చేసిన నా గురువులది నన్ను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ వారి ఆశీస్సులు ప్రేమ నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చాయి నాలాంటి విద్యార్థులకు నేను చెప్పదలుచుకున్నది ఒక్క మాట ఏమిటంటే క్రమ శిక్షణ స్థిరత్వం మరియు ఆత్మ విశ్వాసం ద్వారానే విజయం లభిస్తుందనీ ప్రయాణం ఎంత కష్టంగా అనిపించిన మీ కలలకు మాత్రం ఎప్పటికీ వదులుకోవద్దు నేను ఎంబిబిస్ సీటు సాధించినందుకు ఎంతో ఆనందగా ఉంది భవిష్యత్తులో మంచి వైద్యుడిగా సమాజానికి సేవ చేయడం నా ప్రధాన లక్ష్యం అన్నారు

## హైదరాబాదులో మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన శ్రీహరి రావు

**లక్ష్మణ చాంద, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** హైదరాబాదులో సోమవారం రోజున కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు కలిసి కార్మిక ఉపాధి కల్పన శాఖలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ చాంద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్ర నరేష్ రెడ్డి ఉన్నారు.

## రాచాపూర్ గ్రామంలోని బిసి గురుకులానికి శాశ్వత భవనం నిర్మించాలి



**లక్ష్మణ చాంద, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని రాజాపూర్ గ్రామంలో గల గ్రామస్తులు విరాళంగా ఇచ్చిన 5 ఎకరాల మూడు గుంటల స్థలంలో మహాత్మ జ్యోతిబాపులే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలకు శాశ్వత భవనం నిర్మించి, నిధులు మంజూరు చేయాలని కోరుతూ నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు, లక్ష్మణ చాంద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్ర నరేష్ రెడ్డి సోమవారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్కు వినతి పత్రాన్ని అందజేశారు.

## మంజూరైన ట్రాన్స్ఫార్మర్ను వెంటనే ఏర్పాటు చేయాలి

### భోస్ర గ్రామ సర్పంచ్ గొట్ముక్లే సుభాష్ డిమాండ్



**బజార్హత్నూర్ ఆగస్టు 03,(ప్రజా జ్యోతి):** బజార్హత్నూర్ మండలం భోస్ర గ్రామానికి ఏడాది క్రితమే మంజూరైన 25 కేవీప ట్రాన్స్ఫార్మర్ను వెంటనే ఏర్పాటు చేయాలని భోస్ర గ్రామ సర్పంచ్ గొట్ముక్లే సుభాష్ డిమాండ్ చేశారు.ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కాకపోవడంతో గ్రామ ప్రజలు, రైతులు విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యను పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, కాంట్రాక్టర్ అందుబాటులో లేరనే కారణంతో పనులు ఆలస్యం చేస్తున్నారని పేర్కొన్నారు.లైన్మన్కు కూడా పలుమార్లు సమాచారం ఇచ్చినా సరైన స్పందన లేకపోవడంతో గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని తెలిపారు.గ్రామస్థులు, రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.భోస్ర గ్రామానికి మంజూరైన 25 కేవీప ట్రాన్స్ఫార్మర్ను తక్షణమే ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయ అంతర్రాష్ట్ర నేరస్థుల ముఠా అరెస్ట్

ఇద్దరు బంగ్లాదేశ్ వాసులు, ఒక భారతీయ నిందితుడు అరెస్ట్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సుమారు 9 సం"గా దేశ వ్యా ప్తంగా ఇళ్లలో, ద్విచక్ర వాహనాలు చోరీలకు పాల్పడుతున్న ముఠా

మావలలో జరిగిన చోరీ కేసును ఛేదించిన ఆదిలాబాద్ జిల్లా పోలీసులు

రూ.8 లక్షల విలువైన 73.0 5 గ్రాముల బంగారం, 151. 30 గ్రాముల వెండి, ఐఫోన్లు, ఐప్యాడ్, ద్విచక్ర వాహనం స్వాధీనం

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 3, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో కైలా ష్ నగర్ లో ప్రముఖ రాజకీయ నాయకుడు ఇంట్లో జరిగిన చోరీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించి, అంతర్జాతీయ అంతర్రాష్ట్ర స్థాయిలో నేరాలకు పాల్ప డుతున్న ముఠాకు చెందిన ఇద్దరు బంగ్లాదేశ్ వాసులను, ఒక భారతీయ నిందితు డిని, మొత్తం ముగ్గురిని అరె స్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్, ఐపీఎస్ సో మవారం స్థానిక పోలీస్ హె డ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలి పారు.

**నిందితుల వివరాలు :**

1) మొహమ్మద్ జౌనీ అలీ ఏ జానీ అలీ (30), మొ హమ్మద్ రహ్మత్ అలీ, వృత్తి: ఎలక్ట్రీషియన్, స్వస్థలం: పర్బతిపూర్, దినాజ్‌పూర్ జిల్లా, బంగ్లాదేశ్, ప్రస్తుతం: సయ్యద్ కాలనీ, ఔట్‌సైడ్ చార్ దర్వాజా, జైపూర్, రాజస్థాన్.

2) మొహమ్మద్ రుమాన్ అలీ (33), మొహమ్మద్ రహ్మత్ అలీ, వృత్తి: ఎల క్ట్రీషియన్, స్వస్థలం: పర్బ తిపూర్, దినాజ్‌పూర్ జిల్లా, బంగ్లాదేశ్, ప్రస్తుతం: సయ్య ద్ కాలనీ, ఔట్‌సైడ్ చార్ దర్వాజా, జైపూర్, రాజస్థాన్.

3) తరుణ్ సింగ్ (29), : హిమ్మత్ సింగ్, కులం: రాజ్‌పుత్, వృత్తి: పండ్ల వ్యాపారి, నివాసం: మిస్రోత్, భాగ్‌మోలియా, భోపాల్, మధ్యప్రదేశ్.దర్యాప్తులో ప్రధాన నిందితుడు మొహ మ్మద్ జౌనీ అలీ 2015 సంవత్సరం నుంచి సుమారు 9 సంవత్సరాలుగా రాజస్థాన్, ఒడిశా, కర్ణాటక, ఛత్తీ స్గఢ్, మధ్యప్రదేశ్, మహా రాష్ట్ర, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో సంచరిస్తూ ఇళ్లకు తాళాలు పగులగొట్టి చోరీలు, ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్ల డైంది. నిందితుడు అక్రమంగా భారతదేశంలోకి ప్రవేశిం చి నకిలీ ఆధార్ కార్డు పొందినట్లు కూడా విచారణలో తెలిందని తెలిపారు. ఇటీవల జూలై 11న బంగ్లాదేశ్ నుంచి భారతదేశంలోకి ప్రవేశించిన అనంతరం తన సహ చరులతో కలిసి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మీదుగా ఆదిలాబాద్ చేరుకుని మావల పోలీస్ స్టేషన్ పరిధిలో కైలాష్ నగర్ నందు చోరీకి పాల్ప డినట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు.నిందితులు పగటిపూట కుక్కర్లు, గ్రైండర్లు విక్రయిస్తున్నట్లు నటిస్తూ కాలనీల్లో సంచరించి ఇళ్లను రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడు తున్నట్లు విచారణలో వెల్లడైందని అన్నారు. ప్రధాన నిందితుడు మొహమ్మద్ జౌనీ అలీపై దేశంలోని పలు రాష్ట్రాల్లో 8కు పైగా నేరాల కేసులు, సహనిందితుడు తరుణ్ సింగ్‌పై 6కు పైగా కేసులు నమోదై ఉండగా, ముఠాని ఇతర సభ్యులపై కూడా వివిధ రాష్ట్రాల్లో పలు కేసులు నమోదై ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

**రికవరీ చేసిన ఆస్తి :**

పోలీసులు నిందితుల వద్ద నుంచి మొత్తం 73.05 గ్రాముల బంగారం (ఆదిలాబాద్ కేసుకు సంబంధించిన 50.75 గ్రాములు, నాగ్‌పూర్ కేసుకు సంబంధించిన 22. 30 గ్రాములు), 151.30 గ్రాముల వెండి,రూ.4,270 నగదు, 5 ఐ ఫోన్లు, 2 శాం సంగ్ మొబైల్ ఫోన్లు, ఒక ఆ పిల్ ఐప్యాడ్,నేరాలకు ఉ పయోగించిన ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న బంగారం, వెండి, ఇతర వ స్తువుల మొత్తం విలువ సు మారు రూ. 8 లక్షలు ఉం టుందని తెలిపారు. దర్యా ప్తులో ప్రధాన నిందితుడు మొహమ్మద్ జౌనీ అలీ గత కొన్నేళ్లుగా సుమారు 10 నుండి 12 సార్లు అక్రమంగా బంగ్లాదేశ్ నుండి భారత దేశంలోకి ప్రవేశించి, వివిధ రాష్ట్రాల్లో ఇళ్లలో చోరీలు, ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడి తిరిగి బంగ్లాదేశ్‌కు వెళ్లినట్లు వెల్లడైంది. ఇదే తరహాలో పనిచేసే 12 నుం డి 15 మంది బంగ్లాదేశ్ వా సులతో కూడిన ముఠాతో అతనికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. ముఠాలోని మిగిలిన సభ్యులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు దర్యాప్తు



కొనసాగుతోంది.జిల్లా పోలీసులు సాంకేతిక ఆధా రాలు, సీసీటీవీ ఫుటేజీలు, నిఘా సమాచారం, వివిధ రాష్ట్రాల పోలీసులతో సమ న్వయం ద్వారా వేగంగా ద ర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి కేసును ఛేదించా రు. మరింత లోతైన దర్యా ప్తు కొనసాగుతోంది అని తె లిపారు. ఈ ముఠాకు చెంది న ఇతర సభ్యులు, సహచ రులు, అక్రమంగా భారత దేశంలో నివసించేందుకు సహకరించిన వ్యక్తులు, నకి లీ పత్రాలు సమకూర్చిన వారి పాత్రపై సంబంధిత రాష్ట్ర పోలీసులతో సమన్వయం చేస్తూ మరింత లోతైన ద ర్యాప్తు కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్, ఐపీఎస్ తెలిపారు. దేశ భద్రతకు ముప్పుగా మారే అక్రమ విదేశీయులు, అంతర్జాతీయ అంతర్రాష్ట్ర నేర ముఠాలపై ప్రత్యేక నిఘా కొ నసాగిస్తూ చట్టపరంగా కఠి న చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.కేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన మావల సీఐ బీడీ ప్రేమ్ కుమార్, సైబ ర్ క్రైమ్ ఎస్ఐ గోపికృష్ణ, సి బ్బంది త్రిశూల్ క్రైమ్ సిబ్బంది శ్రీనివాస్ తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, మా వల సీఐ బీడీ ప్రేమ్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్, సైబర్ క్రైమ్ ఎస్ఐ గోపికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.నేర చరిత్ర -- మొహమ్మద్ జౌని అలీ ఏజోనీ అలీ2017 -- ఒడిశా రాష్ట్రం: జువె ల్ షేక్, సబూర్ అలీతో కలిసి ద్విచక్ర వాహన చోరీ, రాత్రి వేళ గృహ భేదన నేరా లకు పాల్పడ్డాడు. ఈ కేసు లో అరెస్టై జైలుకు వెళ్లగా, సబూర్ అలీ పరారీలో ఉన్నాడు. 2019 -- ఛత్తీస్ గఢ్ రాష్ట్రం: మహ్మద్ మ క్సూద్ అలీ ఏ కల్లు, మ హ్మద్ అబూ బకర్ ఏ ఆకా ష్ ఏ శంభు యాదవ్, ఫర్హా న్ ఖాన్, సుమంత్ ఖండో కర్, మహ్మద్ సుమంత్ ఖాన్, షేక్ మసూమ్, మ హ్మద్ బదోల్ ఏ బాదల్ రాయ్‌లతో కలిసి నాలుగు రాత్రి గృహభేదన నేరాలకు పా ల్పడ్డాడు. 2020 -- మధ్య ప్రదేశ్ రాష్ట్రం: మొబైల్ చోరీ కేసులో అరెస్టై జైలుశిక్ష అనుభవించాడు.2021 -- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం: మహ్మద్ మక్సూద్ అలీ ఏకల్లు, సుమంత్ ఖండోకర్, మహ్మద్ సుమంత్ ఖాన్, మహ్మద్ ఐ జిజుల్ ఇస్మాయిల్ ఏ బాదల్ రాయ్, వికాస్ సోని, మహ్మద్ అబూ బకర్ ఏ ఆకాష్ ఏశంభు యాదవ్ తదితరులతో కలిసి ద్విచక్ర వాహన చోరీ, రాత్రి గృహభేదన నేరాలకు పాల్పడి అరెస్టయ్యాడు. 2022 -- మధ్య ప్రదేశ్ రాష్ట్రం: అష్రఫ్ ఉల్ ఇస్లాం గోబింద్ తో కలిసి మోటార్ సైకిల్ చోరీ, గృహ భేదన నేరాలకు పాల్పడి అరెస్టై జైలుకు వెళ్లాడు.2023 మధ్యప్రదేశ్ రాష్ట్రం: లూత్‌ఫర్‌తో కలిసి గృ హభేదన నేరానికి పాల్పడి మరోసారి అరెస్టయ్యాడు. 2026 మధ్యప్రదేశ్ మహారాష్ట్ర తెలంగాణ: బం గ్లాదేశ్ నుంచి రషీదుల్ అనే దళారి సహాయంతో అక్ర మంగా భారత్ లోకి ప్రవే శించి, తన బంధువు రుమాన్ అలీ, భారతీయుడు తరు ణ్ సింగ్‌తో కలిసి భోపాల్‌లో ద్విచక్ర వాహన చోరీ, నాగ్ పూర్‌లో, అనంతరం ఆది లాబాద్ జిల్లా మావల పోలీ స్ స్టేషన్ పరిధిలో కైలాష్ న గర్ నందు ఇళ్ల చోరీల నేరానికి పాల్పడ్డాడు. అని ఎస్పీ వివరించారు.

## బర్కత్ పుర అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవం

పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్



**ఖానాపూర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని బర్కత్పుర అంగన్వాడి సెంటర్లో సోమవారం తల్లిపాల వారోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్ పాల్గొన్నారు ఇందులో సూపర్వైజర్ ప్రేమలత అంగన్వాడి టీచర్ వరలక్ష్మి ఏఎన్ఎం పద్మ అనుపమ సుప్రియ తదితరులు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మాట్లాడారు సూపర్వైజర్ ప్రేమలత మాట్లాడుతూ చంటి పిల్లలకు తల్లిపాలే సేయస్కరమని బాలింతలు తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలనే త్రాగించాలని దీంతో పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని అన్నారు

## ఎం జె పి బి సి గురుకుల పాఠశాల కొరకు కూచాడి శ్రీహరి రావు ప్రయత్నం



**మామడ ఆగస్టు 04 ( ప్రజా జ్యోతి)** రాచపూర్ లో వీఫ్లూ బీసీ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి వినతిపత్రం అందజేసిన శ్రీహరిరావు మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్సీ పాఠశాల మరియు కళాశాల (బాలురు), రాచపూర్‌కు శాశ్వత భవన నిర్మాణం చేపట్టి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లికూచాడి శ్రీహరి రావు, లక్ష్మణ్ చందా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రు నరేష్ రెడ్డి కలిసి మంత్రి గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.రాచపూర్ బీసీ గురుకుల పాఠశాల, కళాశాలకు ప్రభుత్వం గతంలోనే అనుమతి ఇచ్చినప్పటికీ ఇప్పటికీ సొంత భవనం నిర్మాణం ప్రారంభం కాలేదని, ప్రస్తుతం విద్యార్థులు అద్దె భవనాల్లో చదువుకుంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా చందాలు సేకరించి 5 ఎకరాల 3 గుంటల భూమిని కొనుగోలు చేసి 2011లో విద్యా శాఖ పేరున రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ భవన నిర్మాణం ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మంత్రి గారు వెంటనే సంబంధిత ప్రిన్సిపాల్ సెక్రటరీ గారిని ఆదేశించడం జరిగింది.

# నకిలీ ధ్రువపత్రాలు సృష్టించే గ్యాంగ్ ముఠా అరెస్ట్

**నకిలీ జనన, మరణ, వివాహ ధ్రువపత్రాలు, ఆధార్, ఓటర్, పాన్ కార్డులు సృష్టించిన ముఠా**

**ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో ఆరుగురిపై కేసు, ఐదుగురు అరెస్ట్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌లు, ఫింగర్‌ప్రింట్ స్కానర్, కెమెరాలు, మొబైల్ ఫోన్లు సహా ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం**

**నకిలీ రబ్బర్ స్టాంపు, నకిలీ ఓటర్ ఐడి కార్డులు, నకిలీ బర్త్ సర్టిఫికెట్, ఇతర సర్టిఫి కెట్లు స్వాధీనం**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 3, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచోడ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ రికార్డులను నకిలీగా సృష్టించి ప్రజలను, ప్రభు త్వాన్ని మోసం చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి గుండాల గ్రామ పంచాయతీ కార్యదర్శి మహ్మద్‌లుక్మాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితులు గుండాల గ్రామపంచాయతీ కార్యదర్శి పేరుతో నకిలీ రబ్బర్ స్టాంపు తయారు చేసి, ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసి జన న, మరణ, వివాహ ధ్రువప త్రాలు, ఇంటి పన్ను ధ్రువ పత్రాలు తదితర గ్రామపం చాయతీ పత్రాలను కంప్యూటర్ల ద్వారా తయారు చేసినట్లు గుర్తించారు. ఈ నకిలీ పత్రాల ఆధారంగా ఆధార్ సంబంధిత పత్రాలు, ఓటర్ గుర్తింపు కార్డులు, పాన్ కార్డులు తయారు చేసి అనర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేలా చేసి తెలంగాణ ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు విచారణలో వెల్లడైంది.పోలీసుల విచారణలో ప్రధాన నిందితుడు నేరాన్ని చేస్తూ, మిగతా నిందితుల పాత్రను వెల్లడించ డంతో వారి వద్ద నుంచి ల్యాప్ టాప్‌లు, కంప్యూటర్ సీపీయూలు, మానిటర్లు, ప్రింటర్లు, హార్డ్‌డిస్క్‌లు, మొబైల్ ఫోన్లు, సుప్రీమా రియల్ స్కాన్-జీ10 ఫింగర్‌ప్రింట్ స్కానర్, సిఎంఐ టెక్ కెమెరా, లాజిటెక్ వెబ్ కెమెరా తదితర ఎలక్ట్రానిక్ పరిక రాలను స్వాధీనం చేసుకు న్నారు.స్వాధీనం చేసుకున్న డిజిటల్ పరికరాలను ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు పంపించి వాటిలోని డిజిటల్ ఆధారాలను సేకరించ నున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులు ఇప్పటివరకు ఎంతమంది పేర్లతో నకిలీ పత్రాలు రూపొందించారు, ఎవరెవరు వాటిని ఉపయోగించారు, మరెవరైనా ఈ కుట్రలో భాగ స్వాములుగా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగు తోందన్నారు.




**అరెస్టు చేసిన నిందితులు**

1: షేక్ హరూన్ (26) అబ్దుల్ గని, కేశవపట్నం గ్రామం, ఇచోడ మండలం.

2: అబ్దుల్ షఫీక్ (31) అబ్దుల్ రహీమ్, ఇస్లాం పురాకాలనీ, ఇచోడ గ్రామం, ఇచోడ మండలం.

3: షేక్ దిల్‌షాద్ అహ్మద్ (19) షేక్ సిరాజ్ అహ్మ ద్, ఇస్లాంపురా కాలనీ, ఇచ్చోడ గ్రామం, ఇచోడ మండలం.5: అబ్దుల్ రహ మాన్ ఖాన్ (20) అబ్దుల్ మొహీద్ ఖాన్, హను మాన్ కాలనీ, ఇచోడ గ్రా మం, ఇచోడ మండలం.

6: సయ్యద్ నౌషాద్ (26) దస్తగీర్, ఇస్లాంపూర్ గ్రామం, ఇచోడ మండలం.

**పరారీలో ఉన్న నిందితుడు**

4: అబ్రార్ అలీ రఫీక్ అని ఆయన వివరించారు.

ఈ కేసులో నిందితులపై బి ఎన్ ఎస్ సెక్షన్లు 318(4), 338, 340, 341(2) 3(5), ఐటీ చట్టం సెక్షన్ 66-డి, ఆధార్ చట్టం-2016 సెక్షన్ 35 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగి స్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఉ ట్నూర్ ఏఎస్పి రుత్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఎస్హెచ్ఓ ఇచ్చోడా ఇన్స్పెక్టర్ కేనరేష్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలి





**అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ**

**సకాలంలో సేవలు అందించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్**

**ఆసిఫాబాద్, ఆగస్టు 3 ప్రజా జ్యోతి** జిల్లాలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతంగా, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో మీ-సేవా కేంద్రాల ఆధార్ ఆపరేటర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడి ఈ-కేవైసీని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడం అత్యంత కీలకమన్నారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ-కేవైసీ కోసం మీ-సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా, మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకాలను అందిస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించడం ఆధార్ ఆపరేటర్ల బాధ్యత అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేందుకు ఈ-కేవైసీ కీలకమని పేర్కొన్నారు. అధికారులు, మీ-సేవా కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజ్, డీఎం జి.ప్రశాంత్, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆధార్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## కార్మిక, ఉపాధి శాఖ అంశాలపై మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసిన కూచాడి శ్రీహరి



**మామడ ఆగస్ట్ 04 ( ప్రజా జ్యోతి)** సోమవారం హైదరాబాద్‌లో కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖలకు సంబంధించిన పలు అంశాలను రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా సంబంధిత అంశాలపై మంత్రితో చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పర్యటన

**మామడ ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంగళవారం నిర్మల్ జిల్లాలోని పలు మండలాల్లోని పర్యటన పర్యటన వివరాలు. ఉదయం. 10.00 గం.లకు స్వర్ణ ప్రాజెక్ట్ కెనాల్ ద్వారా పంట పొలాలకు నీరు విడుదల చేయనున్నారు అనంతరం.. నిర్మల్ నియోజకవర్గంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారు.మధ్యాహ్నం . 2.00 గం.లకు లక్ష్మణచందా మండలం పీచర గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించనున్నారని బిజెపి నాయకులు తెలిపారు

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులకు శ్రీకారం

**కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు**

**ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం**



**వాంకిడి, ఆగస్టు 3 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమాన్ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న నాగమణి తిరుపతి ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గర్నూలే మెంగాజీ, మాజీ మండల అధ్యక్షుడు నారాయణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లాహు కుమార్, పంచాయతీ కార్యదర్శి మాడవి విలాస్, వాంకిడి మండల టౌన్ అధ్యక్షుడు మండోకర్ అనిల్, మాజీ ఉపసర్పంచ్ సెల్వట్కర్ పెంటు, ఖమాన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గంగాధర్, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వర్ణ ప్రాజెక్ట్ నుంచి ఖరీఫ్ పంటల సాగుకు నీటి విడుదల చేయనున్నారు ఎమ్మెల్యే




**సారంగాపూర్,ఆగస్టు 03,ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి (మంగళవారం) ఉదయం 10:00 గంటలకు స్వర్ణ ప్రాజెక్ట్ నుండి ఖరీఫ్ సీజన్ పంటల సాగు కోసం నీటిని విడుదల చేయనున్నారని తెలియజేయడమైనది. ఈ సందర్భంగా రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ స్వర్ణ ప్రాజెక్ట్ వద్ద జరిగే కార్యక్రమానికి తప్పకుండా హాజరై విజయవంతం చేయవలసిందిగా స్వర్ణ ప్రాజెక్టు అధికారులు కోరరు.

## 2వ విడత గృహ నిర్మాణం, లబ్ధిదారుల సమాచార పరిశీలనను వేగవంతం చేయాలి

**లబ్ధిదారుల డెస్క్, క్షేత్రస్థాయి పరిశీలన త్వరగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ కె. హరిత**




**ఆసిఫాబాద్, ఆగస్టు 3 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో గృహ నిర్మాణ పనులతో పాటు లబ్ధిదారుల డెస్క్, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుంచి అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఆర్‌డీఓ పీడీ ప్రకాష్, డిప్యూటీ ఈఈ వేణుతో కలిసి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కాగజ్‌నగర్ మున్సిపాలిటీ, కెరమెరి మండలాల్లో పెండింగ్‌లో ఉన్న డెస్క్ పరిశీలనను మంగళవారం నాటికి పూర్తి చేయాలని, సిర్పూర్-టి, కౌటాల, బెజ్జూర్, పెంచికల్‌పేట్, వాంకిడి, లింగాపూర్, రెబ్బెన తదితర మండలాల్లో పెండింగ్ దరఖాస్తులను శనివారం సాయంత్రంలోగా పరిశీలించాలని సూచించారు. జాబితాలో లేని అర్హులైన హట్ డ్వెల్లర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి ఫొటోలతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 500 రూఫ్ రీప్లేస్‌మెంట్ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని, పైకప్పు మార్పిడి అవసరమున్న ఇళ్లను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆర్‌సీ స్థాయిలో ఉన్న 2,712 ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, జైనూర్, కాగజ్‌నగర్, కెరమెరి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి బిల్లుల చెల్లింపులకు నిధులు సకాలంలో విడుదలవుతాయని, లబ్ధిదారులు గుత్తేదారులకు అవగాహన కల్పించి నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.

# అటవీశాఖ కు వ్యతిరేకంగా సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేస్తాం.ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం,ఆగస్టు3(ప్రజాజ్యోతి)**అటవీశాఖ అధికారులు వారి తీరు మార్చుకోకపోతే వారికి వ్యతిరేకంగా ఖానాపూర్ నియోజకవర్గంలో ఒక సామ్రాజ్యాన్నే ఏర్పాటు చేస్తామని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో సోమవారం రోజునకుల సంఘాలతో, అఖిలపక్ష నాయకులతో,వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ పేరిట ఆంక్షలు విధించి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని,అంతేకాకుండా ఆంక్షల పేరిట గ్రామాలభివృద్ధికి అడ్డుపడుతున్న అటవీ శాఖ అధికారుల తీరు మార్చుకోవాలని, నాయకపు కూడా ఆదివాసీలపై చేయి చేసుకున్న ఇంధనపెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని, అంతేకాకుండా తపాలాపూర్, ఉడుంపూర్,ఖానాపూర్ రేంజ్ అధికారులపైన కూడ చర్యలు తీసుకోవాలని లేనియెడల కవ్వాల్ టైగర్ జోన్ ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడి నుండే అనగా జన్నారం మండల కేంద్రం నుండే వ్యతిరేక సామ్రాజ్యానికి ఏర్పాటు కు పునాది వేస్తానని అన్నారు. అడవిలోకి మమ్మల్ని రానివ్వకుంటే రెవెన్యూ భూములలోకి మీరెలా వస్తారని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసమే గాని, సిసి రోడ్ల నిర్మాణం కోసం గాని ఈ రోజు పక్కనే గోదావరి ఉన్న ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక తీసుకురాలేని



పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ముందు ముందు కూడా అటవీ శాఖ అధికారులు ఇలాగే ప్రవర్తిస్తే వ్యతిరేక సామ్రాజ్యం ఏర్పాటుతో పాటు సహాయ నిరాకరణ ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ ఉద్యమం కేవలం ఖానా పూర్ నియోజకవర్గానికి మాత్రమే కాకుండా రాష్ట్రమంతటా ఉద్యమా నికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు నందు నాయక్, మేకల మాణిక్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుదిరే వెంకట్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, గుర్రం మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, వివిధ గ్రామాల సర్పంచులు కుల పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

**ఒకే కుటుంబ సభ్యులకు ఒకే పోలింగ్ కేంద్రం ఉండేలా చర్యలు**

**ఆసిఫాబాద్, ఆగస్టు 3 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకే కుటుంబానికి చెందిన సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చేలా




చర్యలు చేపట్టాలని తెలిపారు.ఆసిఫాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆర్డీవో లోకేశ్వర్‌రావు తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లాలో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కె. హరిత**

**ఆసిఫాబాద్, జూలై 3 ప్రజా జ్యోతి** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మార్మాట్, ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.లింగాపూర్ మండలం పిట్టగూడలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, పెంచికల్‌పేట్ ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, రెబ్బెన మండలం దేవలగూడ వద్ద మూసివేసిన యూటర్న్‌ను తిరిగి ప్రారంభించాలని ప్రజలు వినతులు సమర్పించారు. కెరమెరి మండలం సాంగ్విలో పూర్తయిన సీసీ రోడ్డు పనులకు బకాయి బిల్లులు చెల్లించాలని, వాంకిడి మండలం



గోయాగం వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే భూముల పట్టాల మార్పిడి, అటవీ హక్కు పత్రాలు, రైతు భరోసా నిధుల జమ తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి






### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్

**ఆసిఫాబాద్, ఆగస్టు 3 ప్రజా జ్యోతి** ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జిల్లాలోని 118 ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో పనిచేస్తున్న ఇన్స్ట్రక్టర్లకు నిర్వహిస్తున్న నాలుగు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. చిన్నారుల జీవితంలో తొలి ఐదేళ్లు అత్యంత కీలకమని, ఈ దశలో అందించే విద్య వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందని తెలిపారు. పిల్లలతో ప్రేమ, ఆప్యాయత, ఓర్పుతో వ్యవహరిస్తూ ఆటలు, పాటలు, కథలు, సంభాషణలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా బోధనను ఆనందదాయకంగా మార్చాలని సూచించారు. ప్రతి చిన్నారిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి సమగ్ర వికాసానికి కృషి చేయాలన్నారు. శిక్షణలో బాలల మనోవిజ్ఞానం, ఆటల ఆధారిత బోధన, భాషా వికాసం, సంఖ్యా అవగాహన, తరగతి గది నిర్వహణ, బోధన--అభ్యసన సామగ్రి వినియోగం, తల్లిదండ్రులతో సమన్వయం తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేసి ప్రీ-ప్రైమరీ విద్యను మరింత నాణ్యంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహేశ్వర్, రిసోర్స్ పర్సన్లు, జిల్లాలోని ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి

పోలీస్ ముఖ్య కార్యాల యంలో 43 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

సోమవారం గ్రీవెన్స్ డే ని ర్వాహణ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సంబంధిత పోలీసు అధికా రులకు ఫోన్ ద్వారా వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు

అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించేందు కు ప్రజలు ముందుకు రావాలి





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 3, (ప్రజా జ్యోతి** ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్ర జల నుంచి 43 ఫిర్యాదుల ను జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ నేరుగా స్వీక రించారు. ప్రతి ఫిర్యాదు దా రుడి సమస్యను ఓర్పుగా వి ని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీమాట్లాడుతూ ప్రజా సమస్యలను తక్షణమే స్వీకరించి పరిష్కరించే దిశ గా కృషి చేయాలని, బాధి తులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును పారదర్శ కంగా, నిష్పక్షపాతంగా విచా రించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదులను అందజేసిన వారిలో కుటుంబ కలహాలు, కేసుల వివరాలు, ఫోర్జరీ స మస్యలు, భార్య భర్తల స మస్యలు తదితరా అంశాలతో జిల్లా ఎస్పీకి తమ సమ స్యలను తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అ సాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల విక్రయాలు, చట్టవ్యతిరేక చర్యలపై స మాచారం ఉన్న వెంటనే 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియ జేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై శ్రీకాంత్‌కు ఘన సన్మానం



**కెరమెరి, ఆగస్టు 3 ప్రజా జ్యోతి** కెరమెరి మండల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్‌ను మండలానికి చెందిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు వ్యాపారవేత్తలు, ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎస్సై శ్రీకాంత్ ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టం, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. మండలంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సర్పంచ్ రోజా సోనాజీ



**కేరమేరి ఆగష్టు 3 ప్రజా జ్యోతి** కెరమెరిమండలం లింగూడ అగర్వాడ గ్రామ సర్పంచ్ వద్దురే రోజా సోనాజీ ఆధ్వర్యంలో గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామ పరిసరాల్లో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రోజా సోనాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పెంబి మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

పాల్గొన్న సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మల్లేపల్లి సత్యనారాయణ స్వామి



**ఖానాపూర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ ఐసిడిఎస్ సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పెంబి మండల కేంద్రం లో సోమవారం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో అనిల్ సూపర్వైజర్ శ్యామలఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం సంపూర్ణంగా ఉండాలంటే తల్లిపాలు చేసుకోమని అన్నారు ఈ సందర్భంగా పిల్లల ఎత్తు బరువులను తూకం చేసి సంపూర్ణ ఆరోగ్యం కోసం బాలామృతం తో పాటు కోడిగుడ్లను సర్పంచ్ స్వామి తో పంపిణీ చేయించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రేమలత ఏఎన్ఎం ఇంద్ర అంగన్వాడి టీచర్ సుశీల ఆశా వర్కర్ సువర్ణ లావణ్య హెల్పర్ సోనియాతో పాటు పలువురు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

# అటవీ అధికారులకు ఏ మాత్రం సహకరించ వద్దు

## ఉడుంపూర్ గ్రామస్తుల తీర్మానం

**కడెం,ఆగస్టు 3(ప్రజా జ్యోతి)**గ్రామాలకు వచ్చే అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి ఏమాత్రం సహాయ సహకారాలు అందించ వద్దని, ఏమాత్రం సహకరించవద్దని ఉడుంపూర్ ఆదివాసి గిరిజ నులు ఏకగ్రీవంగా తీర్మానించారు. నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుంపూర్ గ్రామంలో గత మూడు రో జుల క్రితం పోడు భూము లలో వ్యవసాయం సాగుచేస్తున్న రైతుల పంట పొలాల్లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ట్రాక్టర్ తో పోడు భూ ములలో దున్నరాదని రైతు లకు, ట్రాక్టర్ యజమాను లకు అటవీ అధికారులు పలుమార్లు తెలిపిన అలాగే ట్రాక్టర్ తో యధావిధిగాదు న్నుడు జరుగుతుందని, అటవీ అధికారులు ట్రాక్టర్‌లను అడ్డుకునే ప్రయత్నం చే యగా,పోడు రైతులు, గ్రామ స్తులు గత రెండు రోజుల క్రితం అటవీ కార్యాలయా న్ని ముట్టడించి అటవీ కా ర్యాలయంలో అధికారుల ను నిర్బంధించి ధర్నా, రాస్తా రోకో నిర్వహించారు. అయితే ఈ ధర్నాలో భాగంగా కార్యాలయంలో సుమారు యాభై వేల రూపాయల విలువగల ఫర్నిచర్ ధ్వంసం అయిందని, అధికారులకు ప్రాణహాని కలిగేలా రాళ్లతో కిటికీలో నుండి పలువురు దాడికి పాల్పడ్డారని ఉడుం పూర్ రేంజ్ ఎఫ్‌ఆర్‌ఓ శ్రీని వాస్ రెడ్డి, అటవీ అధికారులు 17 మంది పై కడెం పో లీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు అనంతరం వెంటనే అదే గ్రామానికి చెందిన పలువురు ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాస్ రెడ్డి మీద ఎస్టి కులం పేరుతో దూషించాడని కడెం పోలీస్ స్టేషన్ లో గ్రా మస్తులు ఫిర్యాదు చేశారు. ఇరువురు పరస్పరం కడెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుల పర్వంలో గ్రామస్తులు సమా వేశమై చర్చించి ఓ నిర్ణయా న్ని తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామ సర్పంచ్



చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో గ్రామస్తులంతా ఏక మై ఉడుంపూర్ అటవీ రేం జ్ కార్యాలయానికి సహాయ నిరాకరణ ఉద్యమం చేపట్టారు. అటవీ రేంజ్ కార్యాల యానికి స్థానికంగా ఉండే అధికారులకు నీరు, నిత్యా వసరాలు ఇవ్వకూడదని, గ్రామస్తుల నుండి అటవీ అధికారు లకు సిబ్బందికి ఎలాంటి సహాయ, సహకారాలు ఎటువంటి సేవలు అందియ్యవద్దని, అటవీ అధికారులను ఊర్లోకి రానీయ వద్దని గ్రామస్తులు పలు డిమాండ్లతో కూడిన తీర్మానం చేశారు. అయితే ఈ ఆంక్షలు ఎత్తివేయాలంటే గ్రామ స్తులపై పెట్టిన కేసులను వెం టనే వాపస్ తీసుకోవాలని, అటవీ అధికారులు వ్యవ సాయం విషయంలో గ్రామ స్తులకు సహకరించాలని, రైతులపై, గ్రామస్తులపై అటవీ అధికారుల ఆంక్షలు ఎ త్తి వేయాలని డిమాండ్ చే శారు. లేనియెడల గ్రామం లో ఆందోళనలు ఉధృతం చేస్తామని అటవీ అధికారులను ఊర్లో తిరగనివ్వమని గ్రామస్తులు తేల్చి చెప్పారు. ఈ సమస్యల నేపథ్యంలో ప్రస్తుతం ఉడుంపూర్ అటవీ రేంజ్ కార్యాలయానికి తాళం వేసి ఉంది. ఈసమస్యకు శాశ్వత పరిష్కారం చూ పేంతవరకు గ్రామస్తులకు – అటవీ అధికారులకు ఇలాగే ఘర్షణ వాతావరణం నెల కొనే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

# ఉత్తమంగా పనిచేసిన వారికి తగిన ప్రతిఫలం ప్రశంసే

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ 16 మంది పోలీసు సిబ్బంది కి ప్రశంస పత్రాలు**

**వారం రోజుల పాటు విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ**

**నేరస్తులను పట్టుకోవడంలో కృషి చేసిన సిబ్బందికి భవి ష్యత్తులో నగదు బహుమతి**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి)** విధి నిర్వహణలో ఉత్తమ ప్ర తిభ కనబరిచి, నేరాలని యంత్రణ, ప్రజల భద్రత కో సం విశేషంగా కృషి చేసిన పోలీసు సిబ్బందిని సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రశంసాపత్రాలతో సత్కరించి అభినందించారు. గంజాయి కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో సమర్థవం తంగా పనిచేసిన ఆదిలాబా ద్



వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎ స్ ఐ సంజయ్, సిబ్బంది మ నోహర్, సలాముద్దీన్‌లను ఎస్పీ అభినందించారు.బైక్ దొంగతనం కేసులను ఛేదించి నిందితులను పట్టుకోవ డంలో ప్రతిభ కనబరిచినటూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది క్రాంతి, నరేష్‌లకుప్ర శంసాపత్రాలు అందజేశారు.రైల్వే స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ నేరాలని యంత్రణకు కృషి చేస్తున్నటూ టౌన్ పోలీసు సిబ్బంది గజానన్, అరవింద్, శ్రీనివాస్, సుధాకర్, సాయికుమార్, కిషోర్‌లను అభినందిం చారు. రిమ్స్ ఆసుపత్రి పరి సరాల్లో మొబైల్ ఫోన్ చోరీ లను అరికట్టడంలో విశేష కృషి చేసిన స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ టి. రఘును ప్రశంసించారు.ఆపరేషన్ కవచ్‌లో భాగంగా చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అడ్డు కొని చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బంది రఫీక్ హుల్ రెహ్మాన్, కిషన్, వెంకటస్వామిలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, విధి నిర్వహణలోని జాయితీ, నిబద్ధతతో పనిచే సే ప్రతి పోలీసు సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రశంసలు, నగదు రివార్డులు అందజేయడం కొనసాగుతుందని తెలిపారు. బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తూ నేరాలను ముందుగానే నివారించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలుఅం దించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డి.వెంకటి, ఎన్. చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా రైతులకు శుభవార్త

**నేడే నీటి విడుదలకు సిద్ధమైన స్వర్ణ ప్రాజెక్టు**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగష్టు 3 ,( ప్రజాజ్యోతి ).**ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సాగుపై ఆందోళన చెందిన రైతులకు ఊరట లభించింది నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన విస్తారా వర్షాలు మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలతో సారంగాపూర్ మండలం స్వర్ణ జలాశయానికి వరద నీరు చేరి జలకళ సంతరించుకుంది దీంతో గ్రామాల్లోని రైతులకు మళ్లీ ఆశలు చిగురించాయి వర్షాలు లేకపోవడంతో ఈసారి వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని వ్యవసాయ అధికారులు సూచించినప్పటికీ రైతులు వరి సాగుపైనే మొగ్గు చూపారు ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో వరి నాట్లు ప్రారంభమయ్యాయి.సాగుకు అనుకూల పరిస్థితులు నెలకొనడం తో రైతులు ఉత్సాహంగా వ్యవసాయ పనులు చేపడుతున్నారు.

**స్వర్ణ జలాశయం నుండి నేడే నీటి విడుదల**

స్వర్ణ జలాశయం దాదాపు పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1083 అడుగులు కాగా ప్రస్తుతం1081 అడుగులకు నీరు చేరింది దీంతో దిగువన ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అధికారులు సిద్ధమయ్యారు మంగళవారం బీజేఎల్పి నేత స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయనున్నారు ఈ కాలువ కింద సుమారు 8,900 ఎకరాల ఆయకట్టు ఉంది నీటి విడుదలతో ఖరీఫ్ పంటల సాగు మరింత వేగవంతమౌతుందని రైతుల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కోసం కంది శ్రీనివాస రెడ్డి భారీ విరాళం

**5 లక్షల 51వేల చెక్కును అందించిన అసెంబ్లీ ఇంచార్జి**

**ధన్యవాదాలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 2, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు కోసం ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి 5 లక్షల 51వేల రూపాయల భారీ విరాళాన్ని అందించారు. శనివారం జరిగిన ఆదిలాబాద్ జిల్లా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ మీటింగ్ లో పార్టీ ఆఫీస్ కోసం మన రాష్ట్ర ప్ర భుత్వ మంత్రివర్గం కేటా యించిన ఒక ఎకరం భూమి రిజిస్ట్రేషన్ కొరకు సహాయం అందించాల్సిందిగా డీసీసీ అధ్యక్షుడి విజ్ఞప్తికి మేరకు మొట్టమొదటగా తాను అదే రోజు స్పందించి భూమి రిజి స్ట్రేషన్ కోసం అయ్యే పూర్తి ఖర్చులు తాను భరిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం మాటనిల బెట్టుకున్నానన్నారు. సోమవారం పట్ట ణంలోని చిలుకూరి లక్ష్మీ గార్డెన్‌లో జరిగిన మావల ఆదిలాబాద్ రూరల్ మండల కమిటీ సమావేశంలో తన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డితో కలిసి లక్షల 51వేల రూపాయల చెక్కుల ను డీ సీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ కు అందించారు. ఈ ని ధుల్ని కాంగ్రెస్ పార్టీ ఆదిలా బాద్ ఆఫీస్ ల్యాండ్ రిజి స్ట్రే షన్ కొరకు వాడగలరని ఆయన విజ్ఞప్తి చేసారు. కాం గ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిగా చేయడం కోసం, రేవంత్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిని చేయడం కోసం అందరం కలిసి కట్టుగా మరింత కష్టపడదామని పిలుపుని చ్చారు. అటు భారీ విరాళాన్ని అందించిన కంది శ్రీనివాస రెడ్డికి డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ కృత జ్ఞతలు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వ కృషితో సింగరేణికి మరో చారిత్రక విజయం

## మణుగూరు పీకేఓసీ-2 డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికి దక్కింది

## అమెరికా నుంచి స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**మంచిర్యాల, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వ కృషితో సింగరేణి సంస్థకు మరో కీలక విజయం లభించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సోమవారం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో మణుగూరు పీకేఓసీ-2 డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి దక్కించుకోవడం చారిత్రాత్మక విజయమని అమెరికా పర్యటనలో ఉన్న ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆస్తి అయిన సింగరేణిని పరిరక్షించడం, విస్తరించడం, రాష్ట్ర ఇంధన భద్రతను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గత 30 నెలలుగా ప్రభుత్వం చేపట్టిన నిరంతర కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో అనిశ్చితిలో ఉన్న ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్‌కు తానే వెళ్లి అక్కడి ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలను ఒప్పించి అనుమతులు సాధించామని, ప్రస్తుతం అక్కడ బొగ్గు ఉత్పత్తి ప్రారంభమై సంస్థకు 36 ఏళ్ల పాటు బలమైన భవిష్యత్తు ఏర్పడిందన్నారు. అలాగే, 2013లో అనుమతులు పొందినప్పటికీ నిర్లక్ష్యానికి గురైన తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌కు తమ ప్రభుత్వం కేంద్రంతో సంప్రదింపులు జరిపి మైనింగ్ లీజు మంజూరు చేయించిందని చెప్పారు. ఆ గనిలో 336 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా, 45 సంవత్సరాల పాటు ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు.తాజాగా మణుగూరు పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణి దక్కించుకోవడం ద్వారా దాదాపు 12 ఏళ్ల తర్వాత వేలంలో సంస్థకు బొగ్గు బ్లాక్ లభించిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సింగరేణిని వేలాల్లో పాల్గొనకుండా అడ్డుకున్నారని, ప్రజా ప్రభుత్వం మాత్రం సంస్థ ప్రయోజనాల దృష్ట్యా వేలాల్లో పాల్గొనేలా ప్రోత్సహించిందని తెలిపారు.మణుగూరు పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌లో మొత్తం 120 మిలియన్ టన్నుల జీ-8 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఏటా 6 మిలియన్ టన్నుల చొప్పున 20 సంవత్సరాల పాటు బొగ్గు వెలికితీసే అవకాశం ఉందని చెప్పారు. ఈ ప్రాజెక్టుతో సుమారు 2 వేల మందికి పైగా కార్మికులకు ఉపాధి భద్రత లభించడంతో పాటు మణుగూరు ఏరియాకు మరో 20 ఏళ్ల భరోసా లభిస్తుందని వివరించారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు నాణ్యమైన బొగ్గు అందుబాటులో ఉండడం ద్వారా తెలంగాణ ఇంధన భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కోయగూడెం-3, సత్తుపల్లి-3 వంటి కీలక బొగ్గు బ్లాక్‌లు ప్రైవేట్ సంస్థలకు వెళ్లాయని విమర్శించిన భట్టి విక్రమార్క, ప్రజా ప్రభుత్వం వాటిని కూడా తిరిగి సింగరేణికి దక్కేలా కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో సింగరేణి సంస్థను మరింత విస్తరించడం, కొత్త బొగ్గు బ్లాక్‌లు సాధించడం, ఉద్యోగ భద్రత కల్పించడం, రాష్ట్ర ఇంధన అవసరాలను దీర్ఘకాలికంగా తీర్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మణుగూరు పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్ దక్కించుకున్న సందర్భంగా సింగరేణి యాజమాన్యాన్ని, కార్మిక సంఘాల నాయకులను, కార్మికులను భట్టి విక్రమార్క అభినందించారు. భవిష్యత్తులో కోయగూడెం-3, సత్తుపల్లి-3 బ్లాక్‌లను కూడా సింగరేణికి దక్కించడమే కాకుండా, ఇతర రాష్ట్రాల్లో బొగ్గు గనుల సాధన, కీలక ఖనిజాల అన్వేషణ లోనూ సంస్థను విస్తరించే కార్యాచరణతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 3,(ప్రజా జ్యోతి)**ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే లా చర్యలు తీసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మ కరందు అధికారులను ఆదే శించారు.సోమవారం ఐటీ డీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల విన తులను ఆయన స్వీకరించి, సంబంధిత శాఖల అధికా రులకు పరిశీలించి తగిన చ ర్యలు తీసుకోవాలని సూ చించారు. ఉట్నూర్ మం డలం హస్నాపూర్ గ్రామా నికి చెందిన కిరణ్ తనకి గ్రామానికి పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చౌపన్ గూడ గ్రామానికి చెందిన కోర్కెట బల్లహర్ష తనకు కిరాణ దుకాణంలోన్ ఇపించమని కోరారు. కేరెమెరి మండలం శక్కారం గూడ గ్రామానికి చెందిన ఆడే భూదే వి తనకి పై చదువుల కొరకు ఆర్థిక సహాయం కల్పించామని విజ్ఞప్తి చేశారు. ఉట్నూర్ మండలం దంతన్ పల్లి గ్రామానికి చెందిన మె స్రం శ్రీరాం తనకి పట్టా ఇపించమని దరఖాస్తు అందజే శారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల లబ్ధి, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించి న సమస్యల పరిష్కారం త దితర అంశాలపై తమ విన తిపత్రాలను సమర్పించారు. ప్రతి దరఖాస్తును సంబంధి త శాఖ అధికారులు బాధ్య తాయుతంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరిత గతిన పరిష్కరించాలని ప్రాజెక్టు అధికారి మంద మక రందు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం భూ గర్భంలో సమస్యలు

**కరీంనగర్ :** తెలంగాణలో రాజకీయంగా వివాదాస్పద అంశాల్లో ప్రతిష్టాత్మక కాళేశ్వరం ప్రాజెక్ట్ అతిముఖ్యమైనది. భారీ ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టుపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మూడేళ్ల నుంచి మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి మరో కీలక విషయం బయటపడింది. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, మరియు సుందిళ్ల బ్యారేజీల దిగువన భూగర్భంలో అనేక సాంకేతిక లోపాలు ఉన్నట్లు గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ పరీక్షలలో తేలింది. బ్యారేజీల కొన్ని వెంట్స్ (నీరు ప్రవహించే మార్గాలు) కింద ఖాళీ ప్రదేశాలు ఏర్పడి నీరు చేరడం (కేవిటీస్), పెద్ద పరిమాణంలో బోల్డర్లు, దెబ్బతిన్న రాతి పొరలు, రాళ్ల దిగువ భాగాన పూడిక పేరుకుపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించారు. ఈ జియోఫిజికల్ పరిశీలనల ఆధారంగా పుణెలోని ప్రసిద్ధ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ డైరెక్టరు సెల్వబాలన్ ఒక సమగ్ర నివేదికను తెలంగాణ నీటిపారుదల శాఖకు పంపారు. 3 బ్యారేజీల దిగువన సుమారు 30 మీటర్ల లోతు వరకు భూగర్భంలో ఉన్న పరిస్థితులు, సీపేజీ మార్గాలు, అనామలీస్ (భిన్నమైన పరిస్థితులు)ను అధ్యయనం చేయడానికి ఈ అధునాతన జీపీఆర్ పరీక్షలను సీడబ్ల్యూపీఆర్ఎస్ నిర్వహించింది. ఈ అధ్యయనంలో భాగముగా మూడు బ్యారేజీల్లోని మొత్తం 225 వెంట్లకు గాను 217 వెంట్స్ వద్ద క్షేత్రస్థాయి అధ్యయనాలు జరిగాయి. ఈ నివేదికలోని వివరాల ప్రకారం, మేడిగడ్డ బ్యారేజీలోని 7 వెంట్స్ దిగువన అత్యంత తీవ్రమైన అనామలీస్ నమోదయ్యాయి. కీలకమైన మేడిగడ్డలోని 7వ బ్లాక్‌కు చెందిన 17, 18, 19, 20, 21 వెంట్లలోనూ, 8వ బ్లాక్‌లోని 7వ వెంట్‌లోనూ, 5వ బ్లాక్‌లోని 35వ వెంట్‌లోనూ ఈ భూగర్భ లోపాలను గుర్తించినట్లు నివేదికలో తెలిపారు. ఇదే ప్రాజెక్టులోని అన్నారం బ్యారేజీలోని 5వ బ్లాక్‌లో ఉన్న 47వ వెంట్ ఎగువ భాగంలోనూ, సుందిళ్ల బ్యారేజీలో 25, 31, మరియు 53వ వెంట్స్ వద్ద ఎగువ, దిగువ ప్రాంతాలలో సమస్యలు ఉన్నట్లు తేలింది. ఈ 3 బ్యారేజీలలో కలిపి మొత్తం 11 వెంట్స్ కింద మాత్రమే ఎలాంటి సమస్యలు లేదా అనామలీస్ లేవని, మిగతా వాటిలో చిన్న సమస్యలు ఉన్నాయని నివేదికలో వెల్లడించినట్లు సమాచారం. మేడిగడ్డ వద్ద నీటి ఉధృత ప్రవాహాల కారణంగా ఇసుక కొట్టుకుపోయి, రాఫ్ట్ దిగువన పెద్ద ఎత్తున శూన్య ప్రాంతాలు ఏర్పడ్డాయి. 6 వెంట్స్ వద్ద పదికి పైగా విభిన్నమైన అనామలీస్ జోన్లను శాస్త్రవేత్తలు నమోదు చేశారు. ఇటువంటి పరిస్థితులు నీటి అంతర్గత సీపేజ్, పైపింగ్ వంటి ప్రమాదకర పరిణామాలకు దారితీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే, జీపీఆర్ పరీక్షలు కేవలం భూగర్భ పరిస్థితులను అంచనా వేయడానికి మాత్రమే పరిమితమని, నేరుగా స్ట్రక్చరల్ లోపాలను ఇవి నిర్ధారించలేవని సీడబ్ల్యూపీఆర్ఎస్ స్పష్టం చేసింది. అందువల్ల పునరావాస లేదా మరమ్మతు పనులు ప్రారంభించే ముందు బోర్‌హోల్, కోర్ డ్రిల్లింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ వంటి ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించడం అనివార్యమని సూచించింది.ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణ సమయంలో ముందస్తు భూగర్భ అన్వేషణ పరీక్షలు చేపట్టకపోవడం వల్లే ఈ సమస్యలు ముందుగా గుర్తించలేకపోయినట్లు ఇంజినీరింగ్ టీమ్ పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం ఈ నివేదికను బయటపెట్టడం గానీ, మంత్రులు, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ అధికారులు గానీ కేంద్ర జల, విద్యుత్తు పరిశోధనా సంస్థ ( సీడబ్ల్యూపీఆర్ఎస్) నివేదికపై స్పందిస్తే మరిన్ని విషయాలు బయిటకు వచ్చే అవకాశం ఉంది

# ఇప్పుడు అదిలాబాద్ ఎయిర్ పోర్టు క్రెడిట్ వార్

**అదిలాబాద్ :** ఏపీలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం కాగా, దీనిపై కూటమి ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ ఇది తమ ఘనతేనని క్లెయిమ్ చేస్తున్నాయి. తమ హయాంలోనే దాదాపు ఎయిర్ పోర్ట్ పనులు పూర్తికాగా, సీఎం చంద్రబాబు ఫినిషింగ్ వర్క్స్ పూర్తి చేశారని వైసీపీ అంటోంది. తాము ఏది సాధించినా క్రెడిట్ తమ ఖాతాలో వేసుకోవడం వైసీపీకి అలవాటు అయిందంటూ కూటమి నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ విషయంలోనూ క్రెడిట్ గేమ్ మొదలైంది. సాధించింది తామేనని బీజేపీ నేతలు చెబుతంటే, బీజం వేసింది తానేనని, మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎంపీ సోయం బాపూరావు వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ మంజూరు, పనులకు అనుమతులపై మాజీ ఎంపీ సోయం బాపూరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీనే అని, దానికి గతంలో బీజం వేసింది తానేనని